ప్రజాశక్తి

శుక్రవారం 22 నవంబర్ 2024 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోవాలి

● కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కృష్ణా డెల్టా పరిధిలో రైతులు రబీ పంటకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోవాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డికె బాలాజీ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు కృష్ణానదిలో ఎప్పుడూలేని విధంగా వరద ప్రవాహం ఉన్నందున శ్రీశైలం, నాగార్జున సాగర్, ప్రకాశం బ్యారేజ్ కింద ఖరీఫ్ పంటకు ఈనెల 11వ తేదీ వరకు సమృద్ధిగా దాదాపు 290 టీఎంసీల నీటిని సరఫరా చేసినట్లు తెలిపారు. అయితే గత నెలనుండి కష్ణా నదిలో నీటి లభ్యత బాగా తగ్గిపోవడం వల్ల ప్రస్తుతం పైరిజర్వాయర్ల కింద ఉన్న ఖరీఫ్ పంటలకు కావాల్సిన 167 టిఎంసిలను జలాశయాలలో నిల్వ ఉన్న నీటి నుండి సరఫరా చేయాల్సి ఉందని పేర్కొన్నారు. అలాగే వచ్చే ఏడాది జూన్ నెలాఖరు వరకు తాగునీటికి కావాల్సిన 22 టిఎంసిలతో కలిపి మొత్తం 189 టిఎంసిల నీరు అవసరమవుతుందని తెలిపారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల నుండి మన రాష్ట్రం ఇప్పటివరకు వాడుకోగా మిగిలిన వాట 114 టీఎంసీలు మాత్రమేనని, పులిచింతలలో ఇప్పుడు ఉన్న నీటి నిల్వ పరిమాణం 39 టీఎంసీలను తాగునీటికి, రాబోవు ఖరీఫ్ పంటకు ముందస్తుగా జూన్‌లోనే సరఫరా చేసేందుకు నిల్వ చేయాల్సి ఉందని తెలిపారు. మొత్తంగా 189 టీఎంసీల నీరు లభ్యత ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం 114 టీఎంసీల నీటి లభ్యత మాత్రమే ఉన్నందున రాబోవు రోజుల్లో నదీ ప్రవాహం నుండి వచ్చే నీటితోను, సమర్థ నీటి వినియోగం అమలు ద్వారా లోటును భర్తీ చేసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఉన్న నీటి లభ్యతను, తాగునీటి అవసరాలతోపాటు ఖరీఫ్ పంటను పూర్తి చేసేందుకు కావాల్సిన నీటిని పరిగణలోకి తీసుకుని కృష్ణా డెల్టా కింద ఈ రబీ పంటకు అవసరమైన నీటిని సరఫరా చేసేందుకు అవకాశం లేనందున రైతులు ఆరుతడి పంటలను మాత్రమే వేసుకోవాలని సూచించారు. పులిచింతల జలాశయంలో నిల్వ ఉన్న నీటితో కృష్ణా డెల్టా కింద 2025 ఖరీఫ్ పంటకు, తాగునీటి అవసరాలను తీర్చడం కోసం జూన్ మొదటి వారంలోనే నీటి సరఫరా చేస్తామని తెలిపారు.

నేటి నుండి లేపాక్షి గాంధీ శిల్ప్ బజార్

డిసెంబర్ 1 వరకు హస్తకళా ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఈ నెల 22వ తేదీ నుంచి విజయవాడ మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో లేపాక్షీ గాంధీ శిల్ప్ బజార్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఏపీ హస్తకళల అభివద్ధి కార్పొరేషన్ (ఏపీ హెచ్‌డీసీ) లిమిటెడ్ వీసీ, ఎండీ ఎం.విశ్వ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 1వ తేదీ వరకు జరిగే శిల్ప్ బజార్‌ను రాష్ట్ర మంత్రులు ఎస్.సవిత, సత్యకుమార్ యాదవ్ ప్రారంభిస్తారని తెలిపారు. వివిధ రాష్ట్రాలకు చెందిన హస్తకళాకారులు కళానైపుణ్యంతో తయారుచేసిన ఉత్పత్తులను దాదాపు 100 స్టాళ్ల ద్వారా ప్రదర్శన, అమ్మకాలు (మిగతా 2లో)

తెరుచుకోని రైతు సేవా కేంద్రాలు

◆పుంజుకోని ధాన్యం కొనుగోళ్లు

ప్రజాశక్తి - పెడన : రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు దళారుల పాలిట వరంగా మారాయి. అధికారుల నిర్లక్ష్యం, పాలకుల అలసత్వంతో ఈ ఏడాది కూడా రైతులు మరింత కుదేలవుతున్నారు. ఇందుకు కొనుగోలు కేంద్రాల్లోని సిబ్బంది విధులకు రావకపోవడంతో పాటు, బ్యాంకుల నుంచి రైస్ మిల్లర్లకు నిత్యావసర కొనుగోలు కేంద్రాలకు అనుమతి పత్రాలు సరిగా రాకపోవడం కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గ పరిధిలోని బంటుమిల్లి మండలంలో గతవారం రోజులుగా అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేయగా, నియోజవర్గ కేంద్రమైన పెడనలో మాత్రం కనీసం 500 బ్యాగులు కూడా కొనుగోలు చేయలేకపోయారు.

జిల్లా కేంద్రమైన మచిలీపట్నంనకు కూతవేటు దూరంలో ఉన్న పెడన నియోజకవర్గంలోని పెడన, గూడూరు, బంటుమిల్లి, కత్తివెన్ను మండలాల్లో దాదాపు 52,420 వేల ఎకరాల్లో వరి సాగవుతోంది. ఒక్క బంటుమిల్లి మండలంలోనే 8,124 ఎకరాల్లో వరి సాగవుతోంది. దీనిలో ఇప్పటికే 40 శాతానికిపైగా వరి కోతల పూర్తవడంతో మండల పరిధిలో ఉన్న 16 రైతు సేవ కేంద్రాల్లో 270 నుంచి 300 టన్నులకుపైగా కొనుగోలు చేశారు. దాదాపు 15 వేల బ్యాగులను మండల వ్యవసాయ శాఖ అధికారులు రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసి మిల్లులకు తరలించారు. అలాగే గూడూరు మండలంలో 1,916 ఎకరాల్లో 5,74,880 క్వింటాళ్ల మేర దిగుబడి రావాల్సి ఉండగా, ఇప్పటికే కోతలు పూర్తయిన పొలాల్లో 6 వేల క్వింటాళ్లపైగా ధాన్యం దిగుబడి వచ్చిందని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో మండల పరిధిలో ఉన్న 17 రైతు సేవా కేంద్రాలలో గత వారం రోజుల నుంచి 2,750 బ్యాగులకుపైగా ధాన్యాన్ని కొనుగోలు చేశారు. అవి కూడా బందరు మండలం ఎస్‌విఆర్ రైస్ మిల్ నుంచి కంకటావ గ్రామంలోని మిల్లుకు మాత్రమే బ్యాంక్ గ్యారంటీ ఇస్తూ పౌర సరఫరాల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే గూడూరు మండలం తలకటూరు పాలెం వద్ద ఉన్న గోమాత రైస్ మిల్ నుంచి బ్యాంక్ గ్యారెంటీ పత్రాలు జారీ చేశారు. ఈ మిల్లు ద్వారా ఆకులమన్నాడు, కప్పలదొడ్డి, మల్లవోలు, రామరాజుపాలెం గ్రామాల్లోని రైతు సేవ కేంద్రాలకు ధాన్యం కొనుగోలు చేయాలని పౌర సరఫరాల శాఖ అధికారుల నుంచి ఆదేశాలందాయి. అయితే ఆదేశాలు వచ్చి వారం రోజులు గడిచినా నేటికీ ఆయా గ్రామాల్లో ఒక్క బ్యాగు కూడా కొనుగోలు చేయలేదు. అలాగే పెడన మండలంలో 22,810 ఎకరాల్లో వరి సాగవుతోంది. అయితే పెడన పట్టణ, రూరల్ ప్రాంతాలకు17 రైతు సేవ కేంద్రాలు ఉండగా కేవలం మండల పరిధిలోని పెనుమల్లి, సేరి ఉత్తర్లపల్లి, నేలకొండపల్లి గ్రామాల నుంచి మాత్రమే ముగ్గురు రైతుల ద్వారా 200 క్వింటాళ్లు, పెడన అర్బన్‌లో 42 క్వింటాళ్లు, నందమూరు 42 క్వింటాళ్లు, జింజర్‌లో 184 (మిగతా 2లో)



కొంకేపూడిలో గత పది రోజులుగా తెరుచుకోని రైతు భరోసా కేంద్రం

కొనుగోళ్లు పెంచేందుకు చర్యలు

అగ్రికల్చర్ ఇన్చార్జి ఎఒ నూరిన్నీసా

పెడన పట్టణ, రూరల్ ప్రాంతాల్లో అతి తక్కువగా ధాన్యాన్ని కొనుగోలు చేయడంపై అగ్రికల్చర్ ఇన్చార్జి ఏవో నూరిన్నీసాను వివరణ కోరగా రైతులు ప్రైవేట్ మిల్లుల వైపు మొగ్గుచూపుతున్నారని తెలిపారు. వారికి అవగాహన కల్పించి కొనుగోలు శాతం పెంచేవిధంగా చర్యలు చేపడతామని చెప్పారు.

దందాలతో జనం బెంబేలు

● అధికారం పేరుతో రెచ్చిపోతున్న తెలుగు తమ్ముళ్లు

● బెదిరింపులతో భారీగా వసూళ్ల పర్వం ● అడ్డగోలుగా దోపిడీ !

ప్రజాశక్తి - విజయవాడ : "కాదేదీ కవితకనర్హం" అన్న సామెతలా...టిడిపిలోని కొందరు నేతలు అవినీతి దందాలకు వేటినీ వదిలిపెట్టడం లేదు. పార్టీ పదవులను అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. నియోజకవర్గ స్థాయి నేతల అండదండలు పుష్కలంగా ఉండడంతో మరింత రెచ్చిపోతున్నారు. అడ్డగోలుగా దందాలకు పాల్పడుతున్నారు. ఈ దందాల్లో ఆధిపత్యం కోసం ఏకంగా ఆ పార్టీలోని వారే గ్రూపులుగా ఏర్పడి రోడ్లపైనే బస్తీమే సవాల్ అంటూ బాహాబాహీకి దిగుతున్నారు. ఈనెల 19వ తేదీన విజయవాడ కృష్ణలంక 22వ డివిజన్ స్వర్గపురి రోడ్లో ఐదారు గజాల ఖాళీ స్థలం కబ్జా వ్యవహారం తెలుగు తమ్ముళ్ల మధ్య పెద్దరగడకు దారితీసిన సంఘటనే ఇందుకు ఉదాహరణ. నియోజకవర్గ స్థాయి నేతల అండదండలతో ఓ గ్రూపు నేతలు ఆ స్థలాన్ని ఆక్రమించి కొంత పైకం తీసుకొని బడ్డీకొట్టు పెట్టుకునేందుకు వేరే వారికి అప్పగిస్తున్న ప్రక్రియకు మరో గ్రూపు నాయకులు అడ్డు తగిలి పెద్ద రగడ సృష్టించడం అందరూ కళ్లారా చూశారు. ఈ నేపథ్యంలో ఆ స్థలం వ్యవహారం ప్రస్తుతానికి నిలిచిపోయింది. ఇదిలా ఉండగా, కృష్ణలంకలోని 17, 18, 20, 21, 22 డివిజన్ల పరిధిలో తెలుగు తమ్ముళ్లు దొరికింది దొరికినట్లు దోచేసే పనిలో (మిగతా 2లో)



ఆక్వా స్టాల్స్‌లో ఏర్పాటు చేసిన ఆధునిక సాంకేతిక పరికరాలు

ఆకట్టుకున్న ఆక్వా స్టాల్స్

● ఉత్పత్తుల పర్యవేక్షణకు ఐటి సాయం

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

ప్రపంచ మత్స్యదినోత్సవ వేడుకలు–2024 సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం ప్రదర్శించిన ఆక్వా స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ఆక్వాసాగుకు ఊతం ఇచ్చే ఆధునిక సాంకేతిక పరికరాలను స్టాల్స్‌లో ఉంచారు. ఈ టెక్నాలజీతో ఆక్వా సాగుకు ఎంతో ఉపయోగం ఉంటుందని రొయ్యలు, పీతల పెంపకందారులు అశిస్తున్నారు. ఈ స్టాల్స్‌లో నీటిలో ఆక్సిజన్ శాతాన్ని నిరంతరం మానిటరింగ్ చేసే స్ట్రీమ్ మిషన్, చెరువుల్లో ఆక్సిజన్ శాతాన్ని పెంచడానికి ఉయోగించే ఎరియేటర్స్‌ను మానిటరింగ్ చేయడానికి పవర్ ఫ్యాక్టరీస్ (ఎపిఎఫ్‌సి) మిషన్, చెరువుల్లో సమాంతరంగా మేత వేయడానికి ఉపయోగించే ఆక్వా బాట్ తదితర ఆధునిక యంత్రాలను, చేపలు, (మిగతా 2లో)



గుడివాడలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

లా విద్యార్థి ఘటనలో నిందితులను శిక్షించాలి

● గుడివాడ, ఉయ్యూరుల్లో విద్యార్థుల ర్యాలీ

వార్త 5లో

విఎంసి సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో అన్ని శాఖల్లోని గుమస్తాలు, సూపరిండెంట్లకు, ఈఆర్‌పి (ఎంటర్ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్) కౌన్సిల్ నిర్వహణలో వాయిస్‌లోని సాంకేతిక నిపుణులతో గురువారం శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక పరిజ్ఞానం పెంచేందుకు కౌన్సిల్ ప్రియంబుల్‌ను, ఈఆర్‌పి ద్వారా ఎలా నిర్వహించాలన్న అంశంపై శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో విఎంసి కౌన్సిల్ సెక్రటరీ వసంతలక్ష్మి, మేనేజర్ శర్మ, పాల్గొన్నారు.



గ్రంథాలయం జీవనది లాంటిది

బహుగ్రంథకర్త డాక్టర్ ఎం.ప్రభాకర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గ్రంథాలయం జీవనదని బహుగ్రంథకర్త, ప్రభుత్వాధికారి (ఒఎస్‌డి) డాక్టర్ ఎం.ప్రభాకర్ అన్నారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యాన జరుగుతున్న గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం వల్ల వికాసం కలుగుతుందన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాపోషకులు గోళ్ల నారాయణరావు మాట్లాడుతూ నో మోర్ టియర్స్ కవితాసంపుటి ద్వారా ఎం.ప్రభాకర్ పరిచయం అయ్యారని, రాజన్నకవి (వసుచరిత్ర కర్త భట్టుమూర్తి పాత్రధారి) మేనల్లుడిగా ఎం.ప్రభాకర్ సుప్రసిద్ధులని పేర్కొన్నారు. ప్రభాకర్ తాత పెద్ద జమాలప్ప నాలుగు తీగల ఫిడేలును ఏడు తీగలుగా మార్చి ధ్వనిని పెంచి అనేక కచేరీలు చేసి కడప జిల్లా ప్రొద్దుటూరుతోపాటు దక్షిణ భారతదేశమంతటా వాయులీనాన్ని విస్తరింపచేశారన్నారు. సొసైటీ సహాయ కార్యదర్శి లక్ష్మి మాట్లాడుతూ ఇటీవల విద్యాధికుల్లో కొందరు రచనలు చేయడం పట్ల ఆసక్తి కనబరుస్తున్నారని చెప్పారు. బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షులు కె.లక్ష్మయ్య సభకు స్వాగతం పలికారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ ఎం.ప్రభాకర్

రోడ్ల మరమ్మత్తులపై ఎంఎల్‌ఎ వసంత సమీక్ష

ప్రజాశక్తి - గొల్లపూడి (విజయవాడ రూరల్) : పంచాయతీరాజ్ శాఖ పరిధిలో నిర్మించిన రహదారుల మరమ్మత్తులపై విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని తన కార్యాలయంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ సంబంధిత అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే రహదారులకు మరమ్మత్తులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ ఆపరేటింగ్‌పై మహిళా పోలీసులకు శిక్షణ

ప్రజాశక్తి - విజయవాడ : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించు కోవడం ద్వారా ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్‌ను నియంత్రించడం, నేరాలను ఛేదించడం, శాంతిభద్రతల పరిరక్షణ, వివిధ విఐపిల బందోబస్తులలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగించడంపై గురువారం మహిళా పోలీస్ కానిస్టేబుల్, సచివాలయ మహిళా పోలీసులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి రాజశేఖర్ బాబు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డిసిపి గౌతమి షా, ఇన్స్పెక్టర్ హనీష్ పాల్గొన్నారు.

దుర్గా కోఆపరేటివ్ బ్యాంకును రక్షించాలి : సిపిఐ

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలో 97 సంవత్సరాల చరిత్ర గల దుర్గా కో-ఆపరేటివ్ బ్యాంక్‌ను రక్షించాలని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. హనుమాన్ పేటలోని దాసరి భవన్‌లో ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ పేద, మధ్యతరగతి, బలహీన వర్గాల వారికి ఈ బ్యాంక్ అందుబాటులో ఉంటూ సేవలందించిందని గుర్తుచేశారు. అయితే కొంతమంది స్వార్థపరుల ప్రయోజనాలు, కో-ఆపరేటివ్ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా దాని లైసెన్స్‌ను ఆర్‌బిఐ రద్దు చేసిందన్నారు. ఈ నేపథ్యంలో డిపాజిట్‌దారులు, ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఇళ్లపై రుణాలు తీసుకున్న వారికి వన్‌టైం సెటిల్మెంట్ చేయాలని, ఆదాయాన్ని సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు.

మొదటిపేజీ తరువాయి

దందాలతో జనం బెంబేలు

బిజీగా ఉన్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల్లోని లొసుగులు, విజయవాడ నగర పాలక సంస్థ టౌన్‌ప్లానింగ్ అధికారుల నిస్సాహాయత, పార్టీ నేతల అండదండలతో ఆయా డివిజన్లలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. ఇటువంటి అక్రమ నిర్మాణాలు కొందరు తెలుగు తమ్ముళ్లకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. "నేను ఈ డివిజన్‌కు అధ్యక్షుడిని...పార్టీ కార్యకలాపాలకు పెద్ద మొత్తంలోనే వివిధ రూపాల్లో ఖర్చు చేస్తున్నాం...ఎంతో కొంత డబ్బు ఇవ్వాల్సిందే" అంటూ ఆయా డివిజన్లలోని పలువురు కాంట్రాక్టర్లను, వ్యాపారులను, పౌర సరఫరాల డీలర్లపై వత్తిడి తెస్తూ భారీ మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇంటింటికీ తిరుగుతూ బియ్యం, ఇతర సరుకులు పంపిణీ చేస్తున్న వాహనాల నిర్వాహుకులు, డీలర్ల వద్ద నుంచి పెద్దమొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తెలిసింది. కృష్ణలంక 22వ డివిజన్లో రేషన్ డీలర్లు, బియ్యం వాహనాల నిర్వాహకులు ఎనిమిది మంది దగ్గర నుంచి సుమారు రూ.40 వేలు డిమాండ్ చేసినట్లు సమాచారం. ఈ లెక్కన ఒక్కొక్కరు ఐదు వేల రూపాయల చొప్పున సమర్పించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడినట్లు తెలిసింది. ఈ క్రమంలో సదరు బాధితులు విసిగి వేసారి నియోజకవర్గ స్థాయి నేతల వద్దకు దందాల వ్యవహారాలను తీసుకెళ్లడం సర్వసాధారణంగా మారిందని తెలిసింది. అలాగే స్వర్గపురి ప్రాంతాన్ని వివిధ రూపాల్లో వసూళ్లకు అడ్డాగా మార్చుకున్నట్లు తెలిసింది. మృతదేహాల అంతిమయాత్రకు ఉపయోగించే స్వర్గపురిలోని వాహనాల ఏర్పాటు దగ్గర నుంచి శ్మశాన వాటికలో జరిగే వివిధ క్రతువుల నిర్వహణకు ఒక రేటును నిర్ణయించి దందా సాగిస్తున్నట్లు తెలిసింది. ఇందుకు ఓ టీమ్‌ను కూడా ఏర్పాటు చేసుకున్నట్లు తెలిసింది. అలాగే అక్రమ భవనాల నిర్మాణాల పేరుతో ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.25 వేల నుంచి లక్ష రూపాయల వరకూ డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిసింది. ఖాళీ స్థలాల కబ్జాతోపాటు సచివాలయాల అధికారుల వద్ద నుంచి అక్రమ నిర్మాణాలు, సవిల్‌సప్లై వాహనాల నిర్వాహకుల వరకు ఇలా ప్రతి ఒక్కరి దగ్గర నుంచి వేలాది రూపాయలను తెలుగు తమ్ముళ్లు డిమాండ్ చేస్తూ అందిన కాడికి దోచుకుంటున్నట్లు తెలిసింది. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పని చేయడం ఏమోకానీ...దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టు కోవాలనే సామెతలా... స్థానిక కార్పొరేటర్లను సైతం పక్కన నెట్టేసి, తెలుగుతమ్ముళ్లు సాగిస్తున్న దందాలను చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.

తెరుచుకోని రైతు సేవా కేంద్రాలు

క్వింటాళ్లు అంటే కేవలం 408 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేశారు.

అధికారుల నిర్లక్షమే కారణమా

పెడన పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న కొంకెపూడి రైతు సేవా కేంద్రం గత వారం రోజుల నుంచి తెరుసుకున్న దాఖలాలు లేవని రైతులు చెబుతున్నారు. ఏళ్ల తరబడి ఈ కేంద్రం మూసివేయడంతో గత్యంతరం లేక అది తక్కువ ధరలకే ఆరుగాలం పండించిన పంటను దళారులకు అమ్ముకోవాల్సిన దుస్థితి వచ్చిందని గ్రామ రైతులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా పెనుమల్లి రైతు సేవా కేంద్రంలో డేటా ఎంట్రీ ఆపరేటర్, టెక్నికల్ అసిస్టెంట్లు, విఎఎలు గైర్హాజరవుతుండడంతో పుల్లపాడు సేవా కేంద్రంలో పుల్లపాడు, దేవరపల్లి, చిన్నపుల్లపాడు గ్రామాలకు చెందిన రైతులు ఈ కేంద్రాలను చుట్టూ గత వారం రోజులుగా తిరుగుతున్నారు. ధాన్యం కల్లాల్లోనే ఉండడంతో పూర్తిగా ఆరిపోయి దిగుబడి తగ్గిపోతుందని, అందువల్ల దళారులకు విక్రయిస్తున్నామని పలువురు రైతులు చెబుతున్నారు. అంతేకాకుండా చోడవరంలోని రైతు సేవా కేంద్రంలో విఎఎ లేరు. ఒక్కో సేవా కేంద్రంలో విఏఏ, డేటా ఎంట్రీ ఆపరేటర్, టెక్నికల్ అసిస్టెంట్లు ఉండాలి. అయితే కొందరు విధులకు గైర్హాజరవుతుండడంతో రైతులు చేసేదిలేక దళారులకు అమ్ముకోవాల్సి వస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రైతు సేవ కేంద్రాల్లో సిబ్బందిని తమకు అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

ఆకట్టుకున్న ఆక్వా స్టాల్స్

రొయ్యలకు మేత వేసే డ్రోన్లను ప్రదర్శించారు. ఈ టెక్నాలజీని ఇంటర్‌నెట్ ఆఫ్ థింక్స్ (ఐఓటి)ని సమాచారాన్ని సర్వర్లులో నిక్షిప్తం చేయడంతోపాటు సెల్‌ఫోన్ యాప్‌ల ద్వారానే నిరంతరం మానిటరింగ్ చేసే విధానాన్ని కంపెనీలు ప్రదర్శించాయి. పీతలు పెంచే పంజరాలు (కెజీ)లు, దారపు పోగుల్లా ఉండే రొయ్య పిల్లలను కౌంట్ చేసే యంత్రాలు, ఆక్వేరియంలో పెరిగే రంగురంగుల చేపలను ప్రదర్శించారు. ఆక్వా ఉత్పత్తులతో తయారు చేసిన వంటకాలను ప్రత్యేకస్టాల్స్‌లో విక్రయిం చారు.

ఆక్వా సాగుకు ఐఓటి సాయం

విపరీతమైన ఎండ, అంతలోనే వర్షం ఇలాంటి వాతావరణ పరిస్థితులు ఆక్వా రైతులకు తీవ్ర సమస్యగా మారుతున్నాయి. నీటిలో ఆక్సిజన్ తగ్గిపోయి చెరువులు చేపలు, రొయ్యలు చనిపోతున్నాయి. నీటి నాణ్యత, కాలుష్యం పెరిగి రొయ్యలు చనిపోవడం, చేపలు వ్యాధులు భారిన పడటం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ సమస్యలు ఎదురైనప్పుడు ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మరోపక్క కంటికి కునుకులేకుండా ఆక్వా ఉత్పత్తుల సాగు జరిగే సమయాల్లో చెరువులను పర్యవేక్షించాల్సిన పరిస్థితి. నూతనంగా వచ్చిన టెక్నాలజీతో నిరంతర మానిటరింగ్ ద్వారా ఈ సమస్యలకు చెక్ పెట్టవచ్చని, విద్యుత్, మేత ఖర్చులు తగ్గించుకోవచ్చని కంపెనీల ప్రతినిధులు చెబుతున్నారు.

నేటి నుండి లేపాక్షి గాంధీ శిల్ప్ బజార్

నిర్వహిస్తారని తెలిపారు. టెక్స్‌టైల్స్, ఎంబ్రాయిడరీ, గ్రాస్ లీఫ్, ఇమిటేషన్ జువెలరీ, కార్పెట్స్, లెదర్ ఆర్టికల్స్, హ్యాండ్ బ్లాక్ ప్రింటింగ్, టై అండ్ డై చీరలు, ఉడ్ కార్వింగ్, లేస్ బ్యాగులు, డ్రెస్ మెటీరియల్స్, కొండపల్లి బొమ్మలు, బాటిక్ ప్రింట్స్ వంటి ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ ప్రాయోజికత్వంతో రాష్ట్ర హస్తకళల అభివద్ధి కార్పొరేషన్ ఆధ్వర్యంలో లేపాక్షి గాంధీ శిల్ప్ బజార్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - గొల్లపూడి (విజయవాడ రూరల్) : గొల్లపూడిలోని బీసీ సంక్షేమ భవన్లో భవనంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్‌గా పివిజి కుమార్, ఆంధ్రప్రదేశ్ గవర సంక్షేమం, అభివద్ధి సంస్థ చైర్మన్‌గా మళ్ల సురేంద్ర గురవారం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారు మాజీ మంత్రి దేవినేని ఉమాను గొల్లపూడిలోని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని దేవినేని ఉమా దుశ్శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

ఒరిజినల్ పాస్ పోర్ట్ పోయినది

కృష్ణాజిల్లా, కోడూరు మండలం, కోడూరు గ్రామానికి చెందిన పడమటి శ్రావ్య, D/o శ్రీనివాసరావు అను నేను 07/11/24 వ తేదీన కోడూరు 6వ వార్డులో మా ఇంటి దగ్గర నుంచి మెయిన్ రోడ్డు వద్దకు నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ జిరాక్స్ తీయించే నిమిత్తం వస్తుండగా మార్గ మధ్యలో పోయినవి. పాస్‌పోర్ట్ నంబర్ **75061533. ఫైల్ నెం.VJ 2061292327918.** దొరికినవారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో కానీ ఈ ఫోన్‌నెంబర్‌కు కానీ 9177076999 సమాచారం ఇవ్వవలసిందిగా కోరుచున్నాము.

ఇట్లు,
పడమటి శ్రావ్య,
కోడూరు మండలం, కృష్ణా జిల్లా.
సెల్ : 9177076999

NOTICE
IN THE COURT OF THE HONOURABLE VII ADDITIONAL DISTRICT JUDGE AT: VIJAYAWADA
I.A.NO.1010 OF 2023
IN A.S.NO.287 OF 2015

BETWEEN:
S.Ranga Rao Petitioner/Appellant
A N D
Mallampalli Durgamma (Died) & Others
Respondents/Respondents

1. Mallampalli Sambasiva Rao, S/o.Late Ram Rao, aged about 60 years, R/o. Rajaka Street, Durgapuram, Vijayawada. (Respondent No.3)
2.Mallampalli Koteswaramma, D/o. Mallampalli Ram Rao, aged about 51 years, R/o.Rajaka Street, Durgapuram, Vijayawada. (Respondent No.4)

Both of you are the Respondent Nos.3 & 4 in the above petition. The above petition was posted on 09.12.2024 for your appearance. Be present yourself or through your Counsel on 09.12.2024 at 10.30 AM before the Honourable VII Additional District Judge at Vijayawada. If you fail to appear, the petition will be decided in your absence. This notice was issued as per the orders of the Honourable VII Additional District Judge at Vijayawada.
ADJOURNMENT DATE:09.12.2024
As per the orders of the Honourable Court
Sunkara Rajendra Prasad
Advocate, Vijayawada
Mobile:9440689369

NOTICE
IN THE COURT OF THE HONOURABLE VII ADDITIONAL DISTRICT JUDGE AT: VIJAYAWADA
I.A.NO.1011 OF 2023
IN A.S.NO.287 OF 2015

BETWEEN:
S.Ranga Rao Petitioner/Appellant
A N D
Mallampalli Durgamma (Died) & Others
Respondents/Respondents

1. Mallampalli Sambasiva Rao, S/o.Late Ram Rao, aged about 60 years, R/o.Rajaka Street, Durgapuram, Vijayawada. (Respondent No.3)
2. Mallampalli Koteswaramma, D/o.Mallampalli Ram Rao, aged about 51 years, R/o.Rajaka Street, Durgapuram, Vijayawada. (Respondent No.4)

Both of you are the Respondent Nos.3 & 4 in the above petition. The above petition was posted on 09.12.2024 for your appearance. Be present yourself or through your Counsel on 09.12.2024 at 10.30 AM before the Honourable VII Additional District Judge at Vijayawada. If you fail to appear, the petition will be decided in your absence. This notice was issued as per the orders of the Honourable VII Additional District Judge at Vijayawada.
ADJOURNMENT DATE:09.12.2024
As per the orders of the Honourable Court
Sunkara Rajendra Prasad
Advocate, Vijayawada
Mobile:9440689369

NOTICE
IN THE COURT OF THE HONOURABLE VII ADDITIONAL DISTRICT JUDGE AT: VIJAYAWADA
I.A.NO.1012 OF 2023
IN A.S.NO.287 OF 2015

BETWEEN:
S.Ranga Rao Petitioner/Appellant
A N D
Mallampalli Durgamma (Died) & Others
Respondents/Respondents

1. Mallampalli Sambasiva Rao, S/o.Late Ram Rao, aged about 60 years, R/o.Rajaka Street, Durgapuram, Vijayawada. (Respondent No.3)
2. Mallampalli Koteswaramma, D/o.Mallampalli Ram Rao, aged about 51 years, R/o.Rajaka Street, Durgapuram, Vijayawada. (Respondent No.4)

Both of you are the Respondent Nos.3 & 4 in the above petition. The above petition was posted on 09.12.2024 for your appearance. Be present yourself or through your Counsel on 09.12.2024 at 10.30 AM before the Honourable VII Additional District Judge at Vijayawada. If you fail to appear, the petition will be decided in your absence. This notice was issued as per the orders of the Honourable VII Additional District Judge at Vijayawada.
ADJOURNMENT DATE:09.12.2024
As per the orders of the Honourable Court
Sunkara Rajendra Prasad
Advocate, Vijayawada
Mobile:9440689369

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **BHADRACHALAM** Branch Rep. by its Branch Manager it is stated that **SMT. MANDARAPU NIRMALA** W/o. Ramasai Gangadhar, **Aged :** 38Years, **R/o.** H.No. 12-1-73, Khadar Basha Street, Bhadrachalam Town and mandal, Bhadradri Kothagudem District is creating mortgage against his property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

Vacant house site of an extent of 145.12 Sq.yards bearing Plot No.10 in Sri Sri Sri Indrakeeladri Land Mark, Out of RS NO 206/5 and 206/3 Situated at Jagannadhapuram Village, Kankipadu Mandal, Krishna District bounded by : **EAST:** 25 feet width Road, **WEST:** Plot No.11, **NORTH:** Property of Indupalli Adam, **SOUTH :** Plot No.11.

Kothagudem
Dt :20.11.2024

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

భూముల రీ సర్వేకు సిద్ధం కావాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): భూముల రీ సర్వే ప్రణాళికాబద్ధంగా నిర్వహించేందుకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ గురువారం కలెక్టరేట్ లో ఆర్డీవోలు, సర్వే అధికారులతో సమావేశం నిర్వహించి రి సర్వే నిర్వహణపై పిపిటి ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం త్వరలో భూముల రీ సర్వే ప్రారంభించనున్నదని అన్నారు. ఇందుకోసం జిల్లాలో భూముల సమగ్ర రి సర్వే చేపట్టుటకు సిద్ధంగా ఉండాలన్నారు. రీ సర్వేలో ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా కరెక్టుగా కచ్చితంగా నిర్వహించాలని, తూతూ మంత్రంగా నిర్వహిస్తే ఒప్పుకునే ప్రసక్తే లేదని, ప్రజలను ఇబ్బంది పెట్టదలుచుకోలేదని అన్నారు. పొరపాట్లు చేస్తే వాటిని సరిదిద్దడం చాలా కష్టం అవుతుందని, కావున రీ సర్వే ప్రక్రియ క్షుణ్ణంగా అర్థం చేసుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలన్నారు. వచ్చేవారం తాసిల్దార్లు, డీటీలు, మండల సర్వేయర్లతో వర్క్ షాప్ నిర్వహించనున్నట్లు తెలిపారు.దున్నే ప్రతి భూమికి సపరేట్ ఎల్పీఎం నెంబర్ ఇవ్వాలని, ప్రతి భూమికి దున్నేవాడి పేరు రెవెన్యూ రికార్డుల్లో రావాలని, ఈ రెండు విషయాలు చాలా ప్రాముఖ్యం అన్నారు. రీ సర్వే ప్రక్రియలో ప్రతి అంశాన్ని కలెక్టర్ క్షుణ్ణంగా పిపిటి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ ప్రక్రియలో తొలుత నిర్వహించే ప్రీ డ్రోన్ ఫ్లయింగ్ యాక్టివిటీస్ ప్రతి గ్రామంలో దాదాపుగా ఇప్పటికే పూర్తయ్యాయని, తదుపరి ప్రక్రియ గ్రౌండ్ ట్రూథింగ్ నిర్వహించడం, అంటే డిజిటల్ మ్యాప్ ప్రకారం భూమిపై నిజనిర్ధారణ చేయడం, దీనికి ఏమేమి కావాలి చెక్ లిస్ట్ ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. వెబ్ ల్యాండ్ లో విస్తీర్ణానికి, ఎఫ్ఎంబి లో ఉన్న విస్తీర్ణానికి సరిపోవాలని, గ్రౌండ్ ట్రూత్కింగ్ కరెక్ట్ గా చేస్తే తరువాత ప్రక్రియలో తప్పులు రావని అన్నారు. గ్రామాల్లో రైతులు ఎర్లీ మార్నింగ్ అందుబాటులో ఉంటారని కాబట్టి రీసర్వే తెల్లవారుజామునే మొదలుపెడితే సులువుగా ఉంటుందన్నారు. గ్రౌండ్ ట్రూ థింగ్కు ముందుగా గ్రామ సభ నిర్వహించాల్సి ఉంటుందని, గ్రామ సభలో రీ సర్వే లక్ష్యం రైతులకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, కెఆర్ఆర్సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, బందరు ఉయ్యూరు గుడివాడ ఆర్డీవోలు స్వాతి, బిఎస్ హేలా షారోన్, బాలసుబ్రమణ్యం, జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి జోషిలా, ఎన్టీఆర్ జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి త్రివిక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



నోబుల్ కళాశాల వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నంలోని నోబుల్ కళాశాల 181వ వ్యవస్థాపక దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. రెవరెండ్ రాబర్ట్ టరింగ్టన్ నోబుల్ 1843లో నవంబర్ 21 తేదీన ఆంగ్లో వర్ణింక్యులర్ స్కూల్ అనే పేరున ఈ విద్యాలయాన్ని స్థాపించారు. ఈ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఇంగ్లీష్ చర్చిగా పిలవబడే సెయింట్ మేరిస్ చర్చిలో జరిపించారు. దైవజనులు, పాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనలు జరిపించారు. రెవ.జాస్పర్ ప్రసంగించారు. కళాశాలను అభివృద్ధి పరచటానికి ప్రత్యేక శ్రద్ధ, ప్రణాళికలు అవసరమని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్జె ఎర్నెస్ట్ స్వాగత ఉపాన్యాసంలో కళాశాలలో చేపట్టిన అభివృద్ధి, వివిధ కోర్సుల గురించి వివరించారు. నోబుల్ మహాశయుని సమాధి వద్ద ఘనంగా నివాళుల అర్పించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు, విద్యార్ధులు పాల్గొన్నారు.

కక్షసాధింపు చర్యలు తగవు : జడ్పిటిసి

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం జాతీయ రహదారి ప్రక్కన వైసిపి నాయకుడు గొంది పరందామయ్య స్థలంలో నిర్మించిన కోట్లు విలువ చేసే షాపులను కూటమి ప్రభుత్వం కక్షతో ధ్వంసం చేయించడం సరికాదని జెడ్పిటిసి ఎలిజిబెత్ రాణి అన్నారు. ఈ ఘటనపై గురువారం జిల్లా కలెక్టర్కి అర్జీ పంపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంపై విమర్శలు చేయడం, అక్రమ కేసులు పెట్టడం, వైసిపి నాయకులను అరెస్టులు చేయడానికి మాత్రమే ఈ ప్రభుత్వం పని చేస్తుందని విమర్శించారు. గన్నవరంలో షాపుల ధ్వంసం ఘటనపై జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించి తగు న్యాయం చేయాలని కోరారు.



రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కోడూరు: గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి గ్రామాలను అభివద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని కోడూరు మండల టీడీపీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు అన్నారు. గురువారం కోడూరు శివారు దింటిమేరక గ్రామంలో రూ.9.90 లక్షల ఎన్ఆర్జిఎస్ నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణానికి కూటమి నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, తిరుమల శెట్టి సునీత గుమ్మడి సాంబశివరావు, లంకె రవి, పోనమాల వెంకటేశ్వరరావు, వెన్నా గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా వర్సిటీలో క్యాంపస్ డ్రైవ్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: కృష్ణా విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం భారత్ ఎలక్ట్రానిక్స్ సంస్థ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించింది. కృష్ణాజిల్లా వ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ కళాశాలల నుండి 2024లో డిగ్రీ పూర్తి చేసిన దాదాపు 350 మంది ఎలక్ట్రానిక్స్ మరియు మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు హాజరైనట్లు భారత్ ఎలక్ట్రానిక్స్ (బెల్ కంపెనీ) ప్రతినిధులు తెలిపారు. డ్రైవ్లో భాగంగా బెల్ సంస్థ నిర్వహించిన రాత పరీక్షకి కావలసిన అన్నీ సదుపాయాలను కృష్ణా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల కల్పించింది. ఈ పరీక్షకు కృష్ణా యూనివర్సిటీ ఇంజనీరింగ్ విద్యార్థులతో పాటు వాసవి, గుడ్లవల్లేరు, ఉషారామ తదితర కళాశాలల విద్యార్థులు హాజరయ్యారు.

హాస్టల్ వార్డెన్పై దాడి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): మచిలీపట్నం సాంఘిక సంక్షేమ శాఖ ఇంటిగ్రేటెడ్ హాస్టల్ వార్డెన్ పై అదే హాస్టల్లో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో స్వీపర్గా పనిచేస్తున్న లంకె పార్వతి భర్త లంకే శ్రీను దాడి చేసి గాయ పరచినట్లు హాస్టల్ వార్డెన్ శ్రీనివాసరావు పోలీసులకు పిర్యాదు చేసారు.గురువారం రాత్రి లంకె శ్రీను హాస్టల్ వద్దకు మద్యం సేవించి వచ్చి విచక్షణ రహితంగా దాడి చేసినట్లు తెలిపారు. దాడిలో గాయపడిన వార్డెన్ మచిలీపట్నం సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.



104 ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి-కంకిపాడు: 104 ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం కంకిపాడు మండలం ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ ఈడే నాగలక్ష్మికి వినతిపత్రం ఇచ్చి వారి సమస్యలు తెలిపారు. గతంలో మాదిరిగానే 104 సర్వీసులను ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహించాలని ,ప్రతినెలా సక్రమంగా జీతాలు చెల్లించాలని, జీవో నెంబర్ 7 ప్రకారం 2020 తర్వాత విధుల్లో చేరిన డ్రైవర్, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ గ్రామాలలో సర్పంచులకు, ఎంపిటిసి సభ్యులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో 104 డ్రైవర్ ఎం రాజారావు, డేటా ఎంట్రీ ఆపరేటర్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

ప్రముఖ పుణ్యక్షేత్రాలకు ఆర్టిసి బస్సులు

ప్రజాశక్తి-గన్నవరం: ప్రముఖ శైవ క్షేత్రాలకు, పంచారామాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ప్రతి ఆది, సోమ వారములలో పంచారామాలైన అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోటలను ఒకేరోజు దర్శించుకునే విధంగా స్పెషల్ బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఈ నెల 24న ఆదివారం, 25న సోమవారం ఉదయం ఉదయం 3 గంటలకు గన్నవరం డిపో నుండి పంచారామాలకు బస్సులు బయలుదేరతాయని పేర్కొన్నారు. ఒక్కొక్కరికి ఛార్జి రూ.1150 అని, ఇతర వివరాలకు 8790996090, 7382905633లకు సంప్రదించాలని కోరారు.

విద్యార్థికి నగదు బహుమతి

ప్రజాశక్తి-ఉయ్యూరు: గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న పెదపాటి అభినయ్కు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నేరెళ్ల తేజ ఆధ్వర్యంలో రూ.10 వేల నగదు ప్రోత్సాహక బహుమతి గురువారం అందచేశారు. తేజ ఫౌండేషన్, సుధీర్ టింబర్స్, ఎంకె అసోసియేట్స్ సం యుక్తంగా ఆ మొత్తాన్ని క్లబ్ క్యాబినెట్ సెక్రటరీ నూకల సాంబశివరావు, జోన్ చైర్మన్ ఎండి ఇస్మాయిల్ ద్వారా అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాప్రోత్సాహానికి లయన్ క్లబ్ ముందంజలో ఉంటుందని, పేద, మెరిట్ విద్యార్థులకు తోచిన విధంగా ఆర్థిక సాయం అందించి సహాయం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరి రాంబాబు, ట్రెజరర్ దినవహి ప్రసాద్ పాల్గొన్నారు.

దిగొచ్చిన సంధ్యా ఆక్వా యాజమాన్యం

కార్మికుని వైద్యానికి నగదు అందజేత

పామర్రు: సంధ్య ఆక్వా కంపెనీలో పనిచేస్తున్న కార్మికుడు కొడాలి శ్రీనివాసరావు ఈనెల 14న ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్నాడు. అతనికి నేటి వరకు కంపెనీ యాజమాన్యం ఎలాంటి సహాయ సహకారాలు అందించలేదు. దీంతో గత రెండు రోజులుగా సిఐటియు నాయకత్వంలో కార్మికులు ఫ్యాక్టరీ గేటు వద్ద ఆందోళన చేస్తున్నారు. దీంతో గురువారం రెండు గంటల పాటు సాగిన చర్చల్లో యాజమాన్యం దిగొచ్చి కార్మికుడి వైద్య ఖర్చు నిమిత్తం రూ.1.40 లక్షలు అందజేసింది. గ్రూప్ ఇన్సూరెన్స్ నగదును కార్మికుని కుటుంబానికి ఇవ్వటానికి ఒప్పుకుంది. సుదీర్ఘంగా రెండు గంటల పాటు జరిగిన చర్చలు ఫలితాలు కంపెనీ యజమాని దిగి వచ్చింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధర్ ప్రసాద్, సిహెచ్ రమేష్, సిహెచ్ రామ్ మోహన్, బి.అప్పారావు, వేము పెదబాబు తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న కార్మికులు



మాట్లాడుతున్న కెవికె సమన్వయకర్త డా.డి.సుధారాణి

మత్స్య దినోత్సవం

ప్రజాశక్తి-ఘంటసాల: ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఘంటసాల కషి విజ్ఞాన కేంద్రం నందు ప్రపంచ మత్స్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కెవికె సమన్వయకర్త డా.డి.సుధారాణి మాట్లాడుతూ మత్స్యకారులకు గుర్తింపును అందించటం కోసం, మత్స్య పరిశ్రమకి ఉజ్వల భవిష్యత్తు ఉండాలనే ఆకాంక్షతో ఆరోగ్యకరమైన సముద్ర పర్యావరణ వ్యవస్థలను ప్రాముఖ్యతను తెలియపర్చేందుకు ప్రపంచ మత్స్య దినోత్సవం నవంబరు 21న జరుపుకుంటారని తెలిపారు. కెవికె మత్స్య శాస్త్రవేత్త జె.యశ్వంత్ కుమార్ ప్రపంచంలోని మత్స్య సంపదను కాపాడుకునే విధంగా తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. మత్స్య వనరులు లక్షలాది మందికి ఉపాధిని అందిస్తుందని, అలాగే మత్స్యకార సొసైటీ చెరువులలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. అనంతరం మత్యకారులు సాగు చేస్తున్న పలు చెరువులను శాస్త్రవేత్తల బందం పరిశీలించింది. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డా.రేవతి, డా.మంజువాణి, కష్ణవేణి, డా. వెంకటలక్ష్మి, మత్యకారులు పాల్గొన్నారు.


వెటర్నరీ ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలో నిలిచిపోయిన వెటర్నరీ ఆసుపత్రి పనులపై అధికారులు స్పందించారు. 'ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణంలో డొల్ల' అనే శీర్షికతో ప్రజాశక్తిలో వచ్చిన కథనానికి వెటర్నరీ అధికారులు స్పందించారు. గురువారం కేసరపల్లిలో అసంపూర్తిగా ఆగిన ఆసుపత్రిని అల్లాపురం వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.వి బాలకష్ణారావు పరిశీలించారు. ఈ ఆస్పత్రి నిర్మాణానికి 27.50 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని, కాంట్రాక్టర్ ఎస్.వెంకటేశ్వరరావు పనులు చేపట్టారని ఆస్పత్రి సిబ్బంది ఆయన దష్టికి తెచ్చారు. నిర్మాణ పనుల్లో ఇంకా రూ.7 లక్షలు బిల్లులు ఆగిపోవడంతో నిర్మాణం పూర్తి కాలేదని తెలిపారు. బాలకృష్ణారావు అతనికి ఫోన్ చేసి అడగ్గా, పెండింగ్ బిల్లులు అమౌంట్ రాగానే పనులు పూర్తి చేస్తానని చెప్పారు. సిమెంట్ రాళ్ల వినియోగం అధికారుల ఆదేశాల మేరకే చేసినట్టు వివరణ ఇచ్చారు. ఈ వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టు బాలకృష్ణారావు చెప్పారు. కేసరపల్లి పశువుల ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ ప్రస్తుతం పంచాయతీ కార్యాలయంలో ఉండి పశు వులకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.

ధాన్యం కొనుగోలుపై శిక్షణ

ప్రజాశక్తి-గన్నవరం: ధాన్యం కొనుగోలులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తాహసిల్దార్ శివయ్య అన్నారు. గురువారం గన్నవరం ఎమ్మార్వో ఆఫీస్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల విఎఎ సపోర్టింగ్ ఏజెన్సీ అయిన పిఎసిఎస్, టిఎ, వీఆర్ఏలకు శిక్షణ ఇచ్చారు. శివయ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల విధి విధానాలు, ధాన్యం సేకరణ తేమ శాతం అలాగే ట్రక్ షీట్ జనరేషన్ ట్రావెలింగ్ చేసే వాహనాల జిపిఎస్ రికార్డింగ్స్ అన్నీ కూడా సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎఓ రజిని, సివిల్ సప్లస్ డీటీ ప్రధాన్ తదితరులు పాల్గొన్నారు.





మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న క్లాప్ ఆటో కార్మికులు

మోకాళ్లపై నిలబడి నిరసన

ప్రజాశక్తి - విజయవాడ : మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర కమిటీ ఆధ్వర్యంలో క్లాప్ ఆటో కార్మికులు సింగినగర్ ఎక్సెల్ చెత్త ఫ్యాక్టరీ వద్ద మోకాళ్ళ మీద నిలబడి నిరసన తెలిపారు. మున్సిపల్ యూనియన్ నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.ప్రవీణ్ మాట్లాడుతూ కార్మికుల జీతాలు రూ.24,500 పెంచాలని ఇచ్చే జీతాలను ఒకటో తారీకు నుండి పదో తారీకు లోపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేబర్ కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో భాగంగా ఇస్తానన్న ఐడి కార్డులు పే స్లిప్పులు ఇస్తానని హామీ ఇచ్చి 15 రోజులు పైన అవుతున్న యాజమాన్యం స్పందించకపోవడం దారుణమన్నారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని కూడా చేపడతామని అన్నారు , ప్రభుత్వం కూడా వెంటనే జోక్యం చేసుకో వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లాప్ ఆటో యూనియన్ కార్య దర్శి శివ, బాధ్యులు రామరాజు, రుద్ర, రాజేష్, కార్మికులు పాల్గొన్నారు.



శ్రీనివాసు దంపతులను సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం

శ్రీనివాసు, సుధీర్ సేవ ప్రశంసనీయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వేలాదిమంది విద్యార్థులకు సమున్నతమైన మార్గదర్శనం చేస్తూ, విద్యాసంస్థల నిర్వహణను సమాజ సేవకు మార్గంగా ఎంచుకున్న తూనికుంట్ల శ్రీనివాసు, చిట్టా అమర సుధీర్ చేస్తున్న విద్యాసేవ ఎంతో ప్రశంసనీయమైనదని పలువురు వక్తలు కొనియాడారు. సెంట్రల్ అమెరికా యూనివర్సిటీ నుంచి కెబిఎన్ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు, కేంబ్రిడ్జి డిజిటల్ యూనివర్సిటీ నుంచి పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి చిట్టా అమర సుధీర్ గౌరవ డాక్టరేట్లు అందుకున్న సందర్భంగా గురువారం కెబిఎన్ కళాశాలలో సత్కార సభ జరిగింది. ఈ సందర్భంగా హిందూ హైస్కూల్స్ కమిటీ జనరల్ సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ గోపిశెట్టి మల్లయ్య మాట్లాడారు. వారు ప్రవేశపెట్టిన సంస్కరణ వల్లే కెబిఎన్, పొట్టి శ్రీరాములు కళాశాలలు రాష్ట్రంలోనే ఉత్తమ స్థాయిలో ఉన్నాయని ప్రశంసించారు. కమిటీ అధ్యక్షులు పి.శేషయ్య, కేబీఎన్ కళాశాల అధ్యక్షుడు ఉసిరిక ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ముందుచూపు అకుంఠిత పరిశ్రమ నిరంతర ప్రణాళిక సుధీర్, శ్రీనివాసులను గౌరవ డాక్టరేట్ అందుకునే స్థాయికి తీసుకువెళ్లాయన్నారు. అనంతరం తూనికుంట్ల శ్రీనివాసు, అమర్ సుధీర్లను హిందూ హైస్కూల్స్ కమిటీ పక్షాన ఘనంగా సత్కరించారు. కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, హిందూ హైస్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి. నారాయణరావు కూడా పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రంలో ధాన్యం విక్రయించాలి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం :

మద్దులపర్వ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రమును తిరువూరు ఆర్‌డిఒ మాధురి గురువారం సందర్శించారు. ఆమె రెడ్డిగూడెం మండలంలోని మద్దులపర్వ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులందరూ రైతు సేవా కేంద్రంలో ధాన్యం విక్రయించాలని కోరారు. తేమ శాతం 18కి 1కేజీ, 19శాతానికి 2 కేజీలు, 20కి 3 కేజీలు, 21కి 4 కేజీలు, 22 ఆ పైన ఎంత తేమ శాతం ఉన్నా 5 కేజీలు వద్దు తగ్గించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుశీలదేవి, వ్యవసాయ అధికారి పిడిఎస్ డిటి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పుల్లారావు, టిడిపి నాయకులు పాలంకి మోహన మురళిరెడ్డి, విఆర్ఒ, విఎఎ, రైతులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు



మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ బోయి సత్యబాబు తదితరులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు తెలిపారు. పాతబస్తీలోని మరుపిళ్ళ చిట్టి స్కూలు పరిసరాల్లో మొక్కలు నాటే కార్యక్రమంలో గురువారం కార్పొరేటర్ బోయి సత్యబాబు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకీ నగరంలో పచ్చదనం తగ్గుతూ, ఉష్ణోగ్రతల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో నగరంలో అన్ని ప్రాంతాల్లో ఖాళీ స్థలాల్లో మొక్కలు పెంపకం విరివిరిగా చేపట్టాలని తెలిపారు. పలుమార్లు కౌన్సిల్లో కమిషనర్ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళిన విషయాన్ని గుర్తుచేశారు. నగరంలో వివిధ పార్కులు గ్రీనరీ స్థలాలు గ్రీన్ పార్కుల మెయింటినెన్స్ సిబ్బంది కొరతతో సక్రమంగా నిర్వహణ జరగడం లేదని సిబ్బంది సంఖ్యను పెంచి పర్యావరణాన్ని పెంపొందించేలా కాల్వగట్ల సుందరీకరణ, ఖాళీ స్థలాల్లో నర్సరీ పండ్ల మొక్కలు కూరగాయలు వంటివి రోజు వారి వినియోగించేలా పెంపుదల చేసేందుకు అవగాహన కార్యక్రమాలు అన్ని స్థాయిలో నిర్వహించాలని కోరారు. ఉపాధి కోసం వేలాదిమంది నగరంలో మహిళలు, యువకులు ఎదురు చూస్తున్నారని అటువంటి వారికి వివిధ రూపాల్లో పనులు కల్పించి నగర పర్యావరణాన్ని అభివృద్ధి చేయాలని కోరారు.

యుటిఎఫ్ జిల్లా మహాసభను జయప్రదం చేయండి



మహాసభ కరపత్రం విడుదల చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - జి కొండూరు : నవంబర్ 24న ఆదివారం విజయవాడ ఎం.బి.వి.కెలో జరిగే యుటిఎఫ్ జిల్లా ప్రథమ మహాసభ జయప్రదం చేయాలని కరపత్రాన్ని విడుదల చేశ్శారు. జి కొండూరు అధ్యక్షులు ఎ.భరత్, ప్రధాన కార్యదర్శి ఎం.లలితా శ్రీ గురువారం జి.కొండూరు ఎస్ఎస్ఆర్ జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ యు.టి.ఎఫ్ ఆవిర్భవించి నేటికీ 50 సంవత్సరాలని ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, విద్యారంగ పరిరక్షణ కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరిగాయని అన్నారు. కృష్ణా జిల్లా నుండి జిల్లా ఏర్పడ్డాక జరిగే తొలి జిల్లా మహాసభలో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి.రాంబాబు, ఎన్.కుసుమకుమారి, ఐ.రామారావు, రెడ్ స్టార్, గురుబ్రహ్మచారి, విద్యాసాగర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధితుడిని ఆదుకోవాలని ధర్నా



బాధితుడిని ఆదుకోవాలని ఆందోళన చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి - కంచికచర్ల : డ్యూటీలో కరెంట్ షాక్‌కు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్రషర్ లారీ డ్రైవర్ పి.శ్రీనుకు మైరుగైన వైద్యం అందించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం బాధితుని కుటుంబ సభ్యులతో కలిసి లారీ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో క్రషర్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఏం.సోమేశ్వరావు మాట్లాడుతూ క్రషర్‌లో పనిచేస్తూ ప్రమాదానికి గురైన శ్రీను కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రమాదానికి గురై హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కార్మికుడిని కనీసం యజమాని పరామర్శించకపోవడం దుర్మార్గమన్నారు. కంచికచర్ల మండల పరిధిలో ఉన్న పరిటాల, దొనబండ క్వారీలో, క్రషర్ల కార్మికులకు ప్రమాదాలు జరుగుతున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. ప్రమాదానికి గురైన శీను కుటుంబానికి విజయలక్ష్మి క్రషర్ యజమాని నష్టపరిహారం అందించి, మెరుగైన వైద్య సేవలందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులందరినీ కలుపుకొని ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, దుర్గా, రమేష్, శశి స్థానిక లారీ డ్రైవర్స్ యూనియన్ షేక్ నాయకులు బాషా తదితరులు పాల్గొన్నారు.


పాఠశాల హెచ్‌ఎంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - జి.కొండూరు :

స్థానిక జిల్లా జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎం శ్రీలతను సస్పెండ్ చేయాలని తెలుగు రిటైర్డ్ ఉపాధ్యాయురాలు ఎస్.లిల్లెమ్మ అధికారులకు ఫిర్యాదు చేశారు. జి.కొండూరులో గురువారం పత్రిక విలేకరులతో లిల్లెమ్మ మాట్లాడుతూ తాను ఇరవై మూడు సంవత్సరాల పాటు ఉమ్మడి కృష్ణా జిల్లాలో తెలుగు ఉపాధ్యాయురాలిగా పలు పాఠశాలలో పనిచేసి ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దానని గత అక్టోబర్ నెల 31న తాను పదవి విరమణ చేశానన్నారు. జి కొండూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీలత తనకు వీడ్కోలు సభ నిర్వహించకుండా అగౌరవపరిచి, అవమానించేలా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎన్నో ప్రజా సేవా కార్యక్రమాలు చేసానన్నారు.

లిల్లెమ్మను సన్మానిస్తాం : ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్రీలత

అక్టోబర్ 30న పెద్ద తిరుపతి దేవస్థానానికి వెళ్లేందుకు అంతకుముందే తాను ట్రైన్ టికెట్లు బుక్ చేసుకున్నట్లు తెలిపారు. ఆ ప్రయాణం కారణంగా వీడ్కోలు కార్యక్రమాన్ని చేయలేకపోయామని ఇప్పటికే పదిసార్లు లిల్లెమ్మ సన్మాన కార్యక్రమం జరుపుతామని చర్చించామని ఇప్పటికైనా ఆమె అంగీకరిస్తే సన్మాన కార్యక్రమం చేయడానికి సిద్ధంగా ఉన్నామని శ్రీలత తెలిపారు.



ఆర్‌టిసి జోన్ చైర్మన్‌ను కలిసిన జనసేన నాయకులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఎపిఎస్ ఆర్‌టిసి విజయవాడ జోన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన రెడ్డి అప్పలనాయుడిని గురవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 42వ డివిజన్ జనసేన పార్టీ నాయకులు తిరుపతి అనూష సురేష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



మాట్లాడుతున్న తిరుపతి సురేష్


పోతిన మహేష్ వ్యాఖ్యలు సరికాదు

ప్రజాశక్తి - భవానీపురం : వైసిపి నాయకుడు పోతిన మహేష్ కూటమి ప్రభుత్వం మీద విషం చిమ్మే పని పెట్టు కున్నాడని, ఆయన వ్యాఖ్యలు సరికాదని జనసేన నగర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి తిరుపతి సురేష్ అన్నారు. గురువారం విద్యాధరపురంలోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలించినప్పుడు విజయవాడలో ఎన్ని వైన్ షాపులు ఉన్నాయో ఒకసారి ఆలోచన చేసుకోవాలన్నారు. గతంలో జగన్ ప్రభుత్వం వైన్ షాపులు నడిపినప్పుడు గవర్నమెంట్ టీచర్లతో దేవాలయాల వద్ద, బడుల దగ్గర నడిపిన వైన్ షాపులు అన్నిటిని ఈ రోజున కూటమి ప్రభుత్వం, అధికారులు తీయించేశారన్నారు. గతంలో ఉన్న 59 వైన్ షాపులే ఇప్పుడు విజయవాడలో ఉన్నాయన్నారు. ఏమి చూడకుండా ప్రజలకు మాయమాటలు చెప్పి నమ్మించే ప్రయత్నంలో వైసిపి నాయకులున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎండి ఆయాజ్, తిరుమరెడ్డి గణేష్ పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి దుర్గమ్మను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాల కృష్ణ దంపతులు గురువారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ వేద పండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

సైబర్ నేరాలకు గురైతే పోలీసులను ఆశ్రయించాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిఐ వై.వి.ఎల్ నాయుడు

ప్రజాశక్తి - నందిగామ : సైబర్ కేటుగాళ్ళ బారిన పడిన ప్రజలు ఎవరైనా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సిఐ వై.వి.ఎల్.నాయుడు సూచించారు. నందిగామ చైతన్య ఎసి క్యాంపస్ చుట్టుపక్కల అపార్ట్‌మెంట్ వాసులకు, విద్యార్థులకు, ప్రజలకు సైబర్ నేరాలపై, దొంగతనాలు, మాదకద్రవ్యాల నివారణపై సిఐ వైవి.ఎల్.నాయుడు, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఇలాంటి కేసుల్లో 80శాతం మంది పరువు పోతుందని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం లేదని, దీనివల్ల సైబర్ నేరగాళ్లు ఇంకా రెచ్చిపోతున్నారని అన్నారు. సైబర్ నేరగాళ్ళ వల్ల మోసపోయిన వారు సైబర్ నేరగాళ్ల బారిన పడినప్పుడు మొదటి గంట గోల్డెన్ అవర్ అంటారన్నారు. సైబర్ నేరగాళ్ళ ఫోన్ కాల్స్ పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. డిజిటల్ అరెస్టులు అసలు ఉండవని తెలిపారు. ఎవరైనా విద్యార్థులు గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు సేవిస్తున్నట్టు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల నిఘా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అభిమన్యు, సిబ్బంది పాల్గొన్నారు.

లా విద్యార్థి ఘటనలో నిందితులను శిక్షించాలి

గుడివాడ, ఉయ్యూరుల్లో విద్యార్థుల ర్యాలీ



గుడివాడలో ఆదిత్య కళాశాల విద్యార్థుల మానవహారం

ప్రజాశక్తి-గుడివాడ: విశాఖలో లా విద్యార్థిపై లైంగిక దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఎస్ఎఫ్ఐ, ఐద్వా నాయకులు డిమాండ్ చేశారు. విశాఖపట్నంలో లా చదువుకునే విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడిని నిరసిస్తూ గురువారం గుడివాడ పట్టణంలో ఎస్ఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో 600 మంది విద్యార్థులతో నెహ్రూచౌక్ నుండి రైతు మార్కెట్ మీదుగా పాత మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం నెహ్రూచౌక్‌లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.సమరం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వందకు పైగా చిన్న పిల్లలపై, మహిళలపై, విద్యార్థినులపై లైంగిక దాడులు, సామూహిక అత్యాచారాలు ఏదో ఒక ప్రాంతంలో జరుగుతూనే ఉన్నాయన్నారు. కానీ నేటికీ ప్రభుత్వం నిందితులపై నామమాత్రంగా చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ ఘటనపై డిప్యూటీ సీఎం నోరెందుకు మెదపడంలేదని ప్రశ్నించారు. ఐద్వా గుడివాడ పట్టణ కార్యదర్శి పి రజిని మాట్లాడుతూ ఇప్పటికైనా అసెంబ్లీలో చర్చలు నిర్వహించి మహిళలకు రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గుడివాడ మండల అధ్యక్షులు నాగేంద్ర, ఐద్వా నాయకురాలు జిఎన్ఎస్ కుమారి, చైతన్య, నారాయణ, ఆదిత్య కళాశాల విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యూరు: ఎస్ఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో ఉయ్యూరు సెంటరులో మానవహారం నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సలీం మాట్లాడుతూ నేటి సమాజంలో చదువుకునే విద్యార్థినిలకు, మహిళలకు రక్షణ కరువైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శ్రావణి, హారిక, మౌనిక, వినోద్, పూజిత, ఎస్ఎఫ్ఐ ఉయ్యూరు మండల కమిటీ సభ్యులు రాజు, ఎస్ఎఫ్ఐ కృష్ణాజిల్లా మాజీ కార్యదర్శి పవన్ కుమార్, ఐద్వా మండల కార్యదర్శి కీర్తి, సిఐటియు మండల నాయకులు రాజేష్, చైతన్య, నారాయణ, కృష్ణచైతన్య కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



ఉయ్యూరులో సెంటర్‌లో విద్యార్థుల మానవహారం

26న ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-చల్లపల్లి: ఈ నెల 26న రైతు, కార్మిక సమస్యల పరిష్కారం కోరుతూ మచిలీపట్నంలో నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శీలం నారాయణరావు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యద్దనపూడి మధు, సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా కోరారు.



గురువారం స్థానిక గుంటూరు బాపన శ్రామిక భవనంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ నిలిపివేయాలని, అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన ఉత్పత్తులకు కనీస మద్దతు ధర నిర్ణయించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, రుణ సౌకర్యం అమలు చేయాలి కోరారు. భవన నిర్మాణ, హమాలి, ఆటో రవాణా రంగం తదితర అసంఘటిత కార్మికులకు సమగ్ర సామాజిక సంక్షేమం అమలు చేయాలని, ధరలను నియంత్రించాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

ఆశ్రమం కళాశాలకు అవయవదానం

ప్రజాశక్తి-నాగాయలంక

నాగాయలంక రెండో వార్డుకు చెందిన కొడాలి సుబ్బారావు (85) అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన నేత్రాలు ఇంకో ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి, శరీరాన్ని వైద్య విద్యార్థుల పరిశోధన నిమిత్తం ఆశ్రమం మెడికల్ కాలేజీకి కుటుంబ సభ్యులు దానం చేశారు. కూతురు తలశిల ఉషారాణి, అల్లుడు రాము, కుమారుడు కొడాలి సత్యనారాయణ సహకారంతో సుదర్శి మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.



పోస్టాఫీసు ఖాతాదారుల సొమ్ము చెల్లించాలి : సిపిఎం



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు శ్రీనివాసరావు, చిన్నారావు

ప్రజాశక్తి-గుడ్లవలేరు: విన్నకోట పోస్టాఫీస్‌లో గోల్‌మాల్ అయిన ఖాతాదారుల సొమ్మును తిరిగి చెల్లించి న్యాయం చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో గురువారం ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేశారు. విన్నకోట పోస్టాఫీసులో స్టాంపులు వేయకుండా డబ్బులు వసూళ్లు చేసిన వారి నుండి రూ.30 లక్షలు కూడా రికవరీ చేయాలన్నారు. ఈ మేరకు పోస్టాఫీసు డిపాజిట్‌దారుల పోరాట కమిటీ కన్వీనర్ దొడ్డి చిన్నారావు గుడివాడ హెడ్ పోస్టాఫీసులోని పోస్టల్ సూపరింటెండెంట్ చల్లా అప్పారావు, అసిస్టెంట్ సూపరింటెండెంట్ వెంకట్రావులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల బాధ్యులు బివి శ్రీనివాసరావు మాట్లాడుతూ బుధవారం సూపరింటెండెంట్ చల్లా అప్పారావు విన్నకోట పర్యటన సందర్భంగా కేవలం స్టాంప్ కొట్టి డిపాజిట్ కానీ సొమ్ము 17 లక్షలు మాత్రమే తాము బాధ్యత తీసుకుంటామని చెప్పడం సబబు కాదన్నారు. కంప్యూటర్ పని చేయలేదు, నెట్ రాలేదు అని చెప్పి మాయమాటలతో పుస్తకంలో రేపు, మాపు వేస్తామనే దొంగమాటలతో నెలల తరబడి ప్రజల్ని నమ్మించి వాడుకున్నవి రూ.30 లక్షల వరకు ఉంటే వాటి గురించి రెండు నెలల తరువాత తీరుబడిగా ఆలోచిస్తామనడం తగదన్నారు. చిన్నారావు మాట్లాడుతూ వెంటనే అధికారులు స్పందించపోతే పెద్దఎత్తున డిపాజిట్‌దారులను సమీకరించి పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రోపిచర్ల జోస్నా సత్యమూర్తి, రేపల్లి వెంకట్రామయ్య, ఎన్.సునీత, ఎన్.కోటి, స్వప్న, ఎమ్.అంకమ్మ, కె.కవిత, సాయన జయలక్ష్మి, ఎన్.నాంచారమ్మ, బి.నాగమహాలక్ష్మి, వేపురి మంగమ్మ, వై.శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్ ట్రేడర్స్‌లో అందుబాటు ధరలు

ప్రజాశక్తి-పమిడిముక్కల: పేదల గృహాల నిర్మాణానికి ఇనుము, సిమెంటు అందుబాటు ధరల్లో అందిస్తున్నట్లు వీరంకిలాకు ప్రసాద్ ట్రేడర్స్ ప్రొప్రైటర్ ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ మేడూరు, పమిడిముక్కల, కపిలేశ్వరపురం, ఆగినపర్రు, జడ్చర్ల గ్రామాలలో గృహాల నిర్మాణానికి గత పది సంవత్సరాలుగా సిమెంటు, ఇసుక, సిమెంట్ రాయి, తలుపులు, సామాన్లు అందుబాటు ధరల్లో అందజేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా గృహాలు కట్టుకునే లబ్ధిదారులకు దగ్గర్లో అందుబాటులో తమ షాపు ఉంటుందని తెలిపారు. సిమెంట్ పని మీద ఆధారపడి బతికే కుటుంబాలకు చేయూతనిస్తున్నామని తెలిపారు.



వక్ఫ్ భూములను అప్పగించాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల

పత్తేలంక వక్ఫ్ బోర్డ్ భూములు రైతుల పేరుతో రిజిస్ట్రేషన్ అయ్యి గత 40 సంవత్సరాల నుండి పండించుకుంటున్న రైతులు తిరిగి వక్ఫ్ బోర్డుకు అందించాలని ముస్లిం మైనార్టీ సంక్షేమ శాఖ ఇన్స్పెక్టర్ మహమ్మద్ వావ్ అలీషా తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమం కోసం ఉపయోగించే భూములను రైతుల అన్యాకాంతంగా పండించుకుంటున్నారని పేర్కొన్నారు.



వృద్ధురాలి మెడలో గొలుసు అపహరణ

ప్రజాశక్తి-ఉయ్యూరు: ద్విచక్రవాహనంపై వచ్చి వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు లాక్కుపోయిన సంఘటన బుధవారం సాయంత్రం జబర్లపూడిలో జరిగింది. ఉయ్యూరు రూరల్ ఎస్ఐ కె.సురేశ్ వివరాల ప్రకారం జబర్లపూడి గ్రామానికి చెందిన కొడాలి భవాని తన ఇంటి సమీపాన ఉన్న భర్త సమాధివద్ద దీపారాధన చేసి వస్తుండగా ద్విచక్రవాహనంపై వచ్చిన ఇద్దరి లో ఒకరు ఆమె మెడలో గొలుసు గుంజకుంటున్న పరిస్థితుల్లో ప్రతిఘటించినప్పటికి గొలుసు తెంపుకుని పరారయ్యారు. బాధితురాలు చేసిన ఫిర్యాదుమేర కేసు నమోదు చేసి నిందితులను గుర్తించేందుకు ఆసమీపాన ఉన్న సీసీ పుటేజిలు పరిశీలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

లింగారెడ్డిపాలెంలో వనసమారాధన

ప్రజాశక్తి-కోడూరు: కోడూరు మండలం లింగారెడ్డిపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గోకర్ణేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా గురువారం వన సమారాధన కార్యక్రమం ఆలయ ప్రాంగణంలో గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోడూరు మండల కూటమి నేతలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల టిడిపి అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు, లింగారెడ్డి పాలెం సర్పంచ్ ఎర్రంశెట్టి శ్రీదుర్గ, మాజీ సర్పంచ్ కడవకొల్లు నాంచారయ్య, గోగినేని సోమశేఖర రావు, వేములపల్లి శ్రీకృష్ణ, పిల్లి మల్లికార్జునరావు, వేములపల్లి రాజేష్, బొడ్డు వెంకన్న, జనసేన నాయకులు ఉల్లి శేషగిరి తదితరులు పాల్గొన్నారు.



ఇరిగేషన్ సమస్యలు పరిష్కరించండి : యార్లగడ్డ

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం నియోజకవర్గం లో ఇరిగేషన్ శాఖ కు సంబందించి ప్రధానంగా ఉన్న మూడు సమస్యలకు పరిష్కారం చూపాలని గన్నవరం నియోజక వర్గం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన అసెంబ్లీ లో మాట్లాడుతూ 1276 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బ్రహ్మలింగయ్య చెరువు ను రిజర్వాయిర్ గా చేసేందుకు 2014-19 మధ్య అప్పటి టిడిపి ప్రభుత్వం నిధులు కేటాయించినా ..గత వైసిపి పాలనలో సొమ్ము ను డ్రా చేయటం తో పాటు అక్రమంగా మట్టి ని దోచేశారని విమర్శించారు. ఈ బ్రహ్మలింగయ్య చెరువును రిజర్వాయర్ గా మార్చి పర్యటక ప్రాంతంగా అభివద్ది చేయాలని కోరారు. అలాగే పోలవరం - ఏలూరు కాలువల అనుసంధానం కోసం రూ.15.60 కోట్లు కేటాయించినా గత ప్రభుత్వం అలసత్వం వల్ల నిర్మాణం ఆలస్యం కాగా నిర్మాణ వ్యయం పెరిగిందని అన్నారు. తిరిగి అంచానా విలువ రూ.32 కోట్లకు పెరిగిందని అన్నారు. పోలవరం ఏలూరు కాలువ ను అనుసంధానం చేయాలని అలానే రామవరప్పాడు, ఎనికేపాడు, జక్కుల నెక్కలం ప్రాంతాల్లో ఏలూరు కాలువ పై పైవంతెనలను నిర్మాణం చేయాలని కోరారు . గన్నవరం విమానాశ్రయం ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ వెటర్నరి కళాశాలకు ప్రహారి, రెయినింగ్ పాడయిపోయాయని వాటికి నిధులు కేటాయించాలని వెల్లడించారు.

విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు గురువారం మండల పరిషత్ మీటింగ్ హాల్‌లో నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించినట్లు ఎంఈఓ-1 జగన్మోహనరావు తెలిపారు. పాఠశాల స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో 45 మంది 6 నుంచి 10వ తరగతి విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, పి.రామకృష్ణ, డి.ధర్మారావు పాల్గొన్నారు.

ఐడిబిఐ ఉయ్యూరు శాఖ ప్రారంభం



ప్రజాశక్తి-ఉయ్యూరు: దేశవ్యాప్తంగా 2,100 శాఖలతో ఖాతాదారులకు సత్వర మెరుగైన సేవలందిస్తూ రూ.5 వేల కోట్ల లాభంతో ఐడిబిఐ బ్యాంకు ప్రజల మన్ననలు పొందుతుందని బ్యాంకు జనరల్ మేనేజర్, డిప్యూటీ జోనల్ హెడ్ వి.వాసుదేవన్ అన్నారు. ఉయ్యూరు రావి చెట్టు బజార్లో నూతన భవనంలో బ్యాంకు శాఖను ఉయ్యూరు నగరపంచాయతీ కమిషనర్ వెంకటేశ్వరరావు, సుధీర్ టింబర్ డిపో అధినేత నూకల సాంబశివరావు, పట్టణ ఎస్సై వి శ్వనాథ్ కలిసి గురువారం ప్రారంభించారు. 1961లో ప్రారంభించబడి రూ.4 లక్షల 70 వేల కోట్ల వ్యాపారంతో బ్యాంకు దిగ్విజయంగా దినదినాభివద్ధి చెందుతుందన్నారు. హైదరాబాద్ జోన్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కలిపి 11 వేల కోట్లు డిపాజిట్లు, రూ.380 కోట్లలాభాలతో బ్యాంకు నడుస్తుందన్నారు. వ్యవసాయ, బంగారు ఆభరణాలు, హౌసింగ్, వ్యాపార రుణవసతులు ఉన్నాయని, ఎన్ఆర్ఎలకు మంచి సేవలందిస్తున్నామన్నారు. ఉయ్యూరు పరిసర ప్రాంత ప్రజలు బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకుని ప్రోత్సహించాలన్నారు. ఖాతాదారుల సొమ్ముకు కస్టోడియన్లుగా బ్యాంకు మరిన్ని మెరుగైన సే వలందించాలని కమిషనర్ వెంకటేశ్వరరావు సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీనియర్ రీజినల్ హెడ్ ఆర్.సాయికృష్ణ, బ్రాంచ్ మేనేజర్ జడ్డు కిరణ్‌కుమార్, యెనిగళ్ల కుటుంబరావు, మాజేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



విధులు బహిష్కరించిన న్యాయవాదులు

న్యాయవాదులు విధులు బహిష్కరణ

ప్రజాశక్తి - తిరువూరు : సీనియర్ న్యాయవాది పూనూరు గౌతమ్‌రెడ్డిపై పోలీసులు నమోదు చేసిన అక్రమ కేసులను నిరసిస్తూ తిరువూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు విధులను న్యాయవాదులు గురువారం బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గౌసుద్దీన్, సీనియర్ న్యాయవాదులు సంక్రాంతి జనార్ద నరావు, మేకల నాగేంద్ర ప్రసాద్, చింతల వెంకటరెడ్డి, అత్తులూరి శ్రీనివాసరావు, గోగిరెడ్డి కష్ణారెడ్డి, అంకిరెడ్డి అంజన్ రెడ్డి, మేకల రవి, షేక్ సుభాని, పినపాటి నరస య్య, భూక్య రామారావు, కారుమంచి సునీల్, హేమంతు, రావూరి నాగరాజు, కనపర్తి రాంబాబు తదిరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి శోభారాణి

విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - వత్సవాయి : విద్యార్థులు విద్యాదశ నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జగ్గయ్యపేట అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శోభరాణి అన్నారు. అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా వత్సవాయి మండలం మక్కపేట శ్రీ సాయి సెంచరీ హైస్కూల్‌లో మండల న్యాయ అధికార సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కుల గురించి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుందర్‌రావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జగ్గయ్యపేట అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ శోభరాణి మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని, పిల్లలు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదవాలన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న పట్టణంలోని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారిని సంప్రదించాలని తెలిపారు. అనంతరం అంతర్జాతీయ బాలల దినోత్సవ సందర్భంగా విద్యార్థులుతో కలిసి జడ్జి శోభరాణి కేక కట్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి దేవస్థానం చైర్మన్ కొమరగిరి భరద్వాజ్, స్కూల్ ప్రిన్సిపాల్ కొమరగిరి సవిత, జెడ్‌పిహెచ్‌ఎస్ ఇన్చార్జి రేవతి, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ టి.ఎల్.నరసింహారావు, న్యాయవాదులు డి.నాగేశ్వరరావు, మార్కపుడి నాగేశ్వరరావు, లీగల్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఫర్నిచర్ బహూకరణ

ప్రజాశక్తి - వత్సవాయి : మెరుగైన విద్య కోసం ఎస్బిఐ సిఎస్ఆర్ స్కీం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు తమవంతుగా సహాయ సహకారం అందిస్తున్నట్లు ఎస్‌బిఐ రీజినల్ మేనేజర్ నవీన్ బాబు తెలిపారు. వత్సవాయి మండలం పాత వేమవరం గ్రామంలో గురువారం ప్రభుత్వ పాఠశాలకు స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా మక్కపేట బ్రాంచ్ ఎస్‌బిఐ సిఎస్ఆర్ యాక్టివిటీస్ ద్వారా పాఠశాలకు కంప్యూటర్స్, ప్రింటర్స్ చైర్స్, పాఠశాలకు సంబంధించిన ఫర్నిచర్స్‌ని ఎస్బిఐ విజయవాడ రీజినల్ మేనేజర్ బి.నవీన్ బాబు చేతులు మీదుగా ప్రధానోపాధ్యాయురాలు మాదవికి అందజేశారు. ఈ కార్యక్రమం చీఫ్ మేనేజర్ జగదీష్, మక్కపేట బ్రాంచ్ మేనేజర్ బి.భూస్వామి, పాఠశాల, ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

బాధిత కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని అగ్రహారం గ్రామ విద్యా కమిటీ అధ్యక్షుడు ఆవులు నాని యాదవ్ మృతదేహాన్ని జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ గురువారం సందర్శించి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను, తండ్రి ఆవుల రాముడు, తమ్ముడు టిడిపి అగ్రహారం వార్డు మెంబర్ సాయిని ఓదార్చారు. ఈ సందర్భంగా నెట్టెం బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు.

ట్రూ అప్ ఛార్జీలను వ్యతిరేకిస్తూ వినతి

ప్రజాశక్తి - మైలవరం : ట్రూ అప్ ఛార్జీలు వ్యతిరేకిస్తూ, ప్రజలపై ఛార్జీల పేరుతో మోపుతున్న భారాలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సిపిఎం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. గురువారం మైలవరంలో జరిగిన కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రెడ్రాస్యల్ ఫోరం విజయవాడ ఆధ్వర్యంలో విద్యుత్ అదాలత్, అవగాహన సదస్సులో ఈ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు రావూరి రమేష్ బాబు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ గతంలో కూడా ఆందోళన చేశామన్నారు. రకరకాల సుంకాల పేర్లతో ప్రజలపై పన్నులు భారాన్ని మోపడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వేళాపాళా లేని కరెంటు కోతలతో రైతాంగం, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వాలు మారిన అందరూ వ్యాపార ధోరణినే అవలంబిస్తూ పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. అధికంగా బిల్లులు



మైలవరంలో జరిగిన విద్యుత్తు అవగాహన సదస్సులో వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

వస్తున్నాయని విద్యుత్ శాఖ అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన ఆ శాఖ అధికారులు స్పందించడం లేదని వినియోగదారుల సదస్సులను ప్రతి సబ్ స్టేషన్ ఉన్న గ్రామాల్లో గ్రామాల వారీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రావుల సుబ్బారావు, సంధి పాము ఇస్సాక్, పత్తిపాటి నాగేశ్వరరావులు ఉన్నారు.

పాడి రైతులకు పాల ధర పెంపు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రైతు పక్షపాతిగా పేరుపొందిన కృష్ణా మిల్క్ యూనియన్ మరోసారి పాడి రైతులకు మరింత తోడ్పాటును అందించాలని సమితి పాల సేకరణ ధరను పెంచినట్లు పాలక మండలి సభ్యులు తెలిపారు. మండలంలోని చిల్లకల్లు బిఎంసి ఆవరణలో గురువారం జిల్లా పాలకవర్గ సభ్యులు చెరుకూరి లవయ్య అధ్యక్షతన విలేఖల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాలక మండలి సభ్యులు మాట్లాడుతూ లీటరుకు 10శాతం వెన్న గల పాలకు లీటర్‌కు రూ.2 రేటును పెంచి రూ.82లుగా, ఆవు పాలు టోటల్ సాలిడ్స్‌కి రూ.10 పెంచి రూ.285గా నిర్ణయించిందని ఇది డిసెంబర్ 1 నుండి అమలుపరిచేందుకు పాలకవర్గం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ పెంచిన పాలసేకరణ ధర, బోనస్‌తో కలిపి సమితి పాడి రైతులకు 10 వెన్న శాతానికి రూ.92లు కృష్ణా మిల్క్ యూనియన్ చెల్లించబోతుందని, ఇది దేశంలోనే పాడి రైతులకు చెల్లిస్తున్న అత్యధిక ధర అని అన్నారు. సమితి పాడి రైతులకు 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి గానూ రెండో విడత బోనస్ (ఆగష్టు -24 నుండి నవంబర్-24 వరకు) 10శాతం కింద సుమారు రూ.12 కోట్లు పాడి రైతులకు డిసెంబర్‌లో చెల్లించేందుకు చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యములో పాలకవర్గ సభ్యులు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. సమావేశంలో జిల్లా ట్రస్టు బోర్డు సభ్యులు ఇంజం రామారావు, మేనేజర్ బి.నరేష్, పరిసర ప్రాంత పాల సంఘ అధ్యక్షులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి - తిరువూరు :
కొనుగోలు కేంద్రాల నుండి సేకరించిన ధాన్యాన్ని తరలించే ప్రాంతాలను తిరువూరు ఆర్‌డిఒ కె.మాధవి గురువారం తనిఖీ చేశారు. మండలంలోని లక్ష్మీపురంలో హనుమాన్, తిరువూరు బైపాస్ రోడ్డు అయ్యప్పస్వామి గుడి సమీపంలో గల సాయి మణికంఠ రైస్ మిల్లులను సందర్శించి మిల్లుల యజమానుల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ఎలా జరుగుతుందో పరిశీలించారు. మిల్లులో లోడింగ్, అన్ లోడింగ్ ఎలా జరుగుతుంది, లారీలకు ఉన్న జిపిఎస్ ద్వారా రైస్‌మిల్లు నుండి ఏవిధంగా ట్రాక్ చేయాలో స్వయంగా ఆమె పరిశీలించారు. లారీలు ఎందుకు లేటుగా వస్తున్నాయో తెలుసుకుని ఆ విషయాలు లెత్తకుండా వేగవంతం చేయాలని సివిల్ సప్లయ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ డిటి కె.శ్వేత, విఆర్ఒ ఎస్‌కె.అబ్దుల్ సత్తార్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు బాలుడి అప్పగింత

ప్రజాశక్తి - నందిగామ : ఇంటినుంచి బయటికి వెళ్లి పోయిన బాలుడిని కొన్ని గంటల వ్యవధి లోనే తిరిగి తల్లిదం డ్రులకు పోలీ సులు అప్పగిం చారు. వివరాల ప్రకా రం... గురు




వారం తెల్లవారుజామున తన కుమారుడు దేవా పాత్ర (14) ఇంట్లోంచి బయటకు వెళ్లిపోయి తిరిగి ఇంటికి రాలేదని శుభ్రత పాత్ర అనే వెస్ట్ బెంగాల్‌కు చెందిన వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు ప్రస్తుతం అనాసాగరం గ్రామంలో ఉంటున్నారు. తక్షణమే స్పందించిన సిఐ వై.వి.ఎల్.నాయుడు నందిగామ ఎసిపి ఎ.బి.తిలక్ ఆదేశానుసారం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. టెక్నాలజీని ఉపయోగించుకుని బాలుడిని కేవలం గంటల వ్యవధిలోనే విజయవాడలో ఉన్నట్లుగా గుర్తించి అదుపులోకి తీసుకుని తల్లిదండ్రులకు అప్పగించారు. బాలుడికి కౌన్సిలింగ్ ఇచ్చి అనంతరం తల్లిదండ్రులకు అప్పగించారు. తల్లిదండ్రులు పిల్లల కదలికలపై, వారి స్వభావాన్ని బట్టి జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. పోలీసులు స్పందించిన తీరును ప్రజలు అభినందిస్తున్నారు.

దేవస్థానంలో బహిరంగ వేలం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం అంబారుపేట గ్రామంలో శ్రీ సత్యమ్మ దేవస్థానంలో కొబ్బరికాయలు, నిమ్మకాయలు వగైరా పూజా సామాగ్రి చీరలు అమ్ముకొను హక్కు బహిరంగ వేలం పాటలను గతంలో 4 సార్లు వాయిదా తరువాత గురువారం 5వ సారి నందిగామ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ జి.పవన్ కళ్యాణ్ పర్యవేక్షణలో ఈ వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాట హెచ్చు పాటదారునిగా ఒక సంవత్సరం కాల పరిమితిగాను అంబారుపేట వాస్తవ్యులు బాలసాని సురేష్ 4,11,116/- పాట పాడి ఉన్నారు. అమ్మవారికి సమర్పించే చీరల వేలం పాటను దర్శి సత్యనారాయణ రూ.2,15,116 పాట పాడారు. ఈ వేలం పాటను ఆలయ కార్యనిర్వాహణ అధికారి గెల్లి, హరి గోపీనాథ్ బాబు, గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించారు.

పంట నష్ట పరిహారం ఇప్పించండి !

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని సింగవరం గ్రామానికి చెందిన పానుబోతుల వెంకయ్య తండ్రి నరసయ్యకు పంట పరిహారం రాక అధికారుల చుట్టూ తిరుగుతున్నాడు. ఇదిగో వస్తాయి, అదిగో వస్తాయి అంటూ తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సింగవరం గ్రామ పరిధిలో సర్వే నంబర్ 153లో ఒక ఎకరం 23 సెంట్లు, సర్వే నంబర్ 102లో ఒక ఎకరం తొమ్మిది సెంట్లు భూమి మొత్తం రెండు ఎకరాల 9 సెంట్ల భూమిలో వరి మాగాణి వేశాడు. సెప్టెంబర్‌లో కురిసిన వర్షాలకు వరి పంట పూర్తిగా దెబ్బతినిపోయింది. కానీ రైతులు ఇచ్చిన మాదిరిగానే బ్యాంక్ ఎకౌంటు పట్టాదారు పాస్‌బుక్ ఆర్‌బికె సెంటర్లో ఇచ్చానని, ఇంతవరకు నష్టపరిహారం మాత్రం అకౌంట్‌లో పడలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.



గ్రామస్తులందరికీ వచ్చాయి కానీ తనకు మాత్రం రాలేదని వెంకయ్య వాపోయాడు.

మాగాణి పేరు మీద మిర్చి పంటలకు నష్టపరిహారం : సింగవరం గ్రామంలో మిర్చి పంట వేసిన రైతులకు వరి మాగాణిలుగా రాయించుకొని నష్ట పరిహాన్ని పొందారు. వరి పొలం వేసిన రైతులకు నష్టపరిహారం రాక నానా ఇబ్బందులు పడుతుంటే తమ గ్రామంలో మిర్చి పంటలు వేసిన రైతులకు నష్టపరిహారం కింద డబ్బులు వచ్చాయని వెంకయ్య వాపోతున్నాడు. మిర్చి పంటలకు వేసిన రైతులు నష్టపరిహారం లబ్ధి పొందారని తెలిపారు. అధికారులు సమగ్ర సర్వే చేసి వరి పంట వేసిన రైతులకు పరిహారం అందజేసేలా తగు చర్యలు తీసుకోవాలని వెంకయ్య డిమాండ్ చేస్తున్నారు.

అక్రమ మద్యం విక్రేత అరెస్టు

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గురువారం జరిపిన దాడుల్లో అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. కీర్తి రాయినిగూడెం గ్రామంలో కందుల శివన్నారాయణ అనధికారికంగా మద్యం అమ్ముతుండగా అరెస్టు చేశామని, పాత ముద్దాయిలు ముగ్గురిని మైలవరం తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేసామని సిఐ అన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ దుర్గాప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

మోటార్ సైకిళ్ల దొంగ అరెస్టు

ప్రజాశక్తి - తిరువూరు : మోటార్ సైకిళ్లను దొంగతనం చేస్తున్న వ్యక్తిని పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఎస్ఐ వెంకట్రావు తెలిపిన వివరాలు ప్రకారం గంపలగూడెం మండలం, గొల్లపూడి గ్రామానికి చెందిన పంది నాగరాజు తిరువూరు, ఏ.కొండూరు, గంపలగూడెం మండలాల పరిధిలో తాళం వేసిన ఉన్న బైకులను చాకచక్యంగా దొంగిలిస్తున్నాడు. అతని పట్టుకునేందుకు గాలిస్తున్న సమయంలో గురువారం తిరువూరు మండలంలోని లక్ష్మీపురం పాలశీతలీకరణ కేంద్రం సమీపంలో బైక్‌పై వెళ్తుండగా అదుపులోకి తీసుకున్నారు. అతని నుండి రూ.3,40,000 విలువగల ఐదు బైకులను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి తిరువూరు కోర్టులో హాజరపరచగా న్యాయమూర్తి 15 రోజులు రిమాండ్ విధించారు.

నెట్టెంను కలిసిన మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మునియ్య

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులై ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన వాసం మునియ్య టిడిపి జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాంను ఆయన నివాసంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. రఘురామ్ మునియ్యను శాలువాతో సత్కరించారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 99 వ జన్మ దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం నందిగామ మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు 99 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. నందిగామ మున్సిపల్ కమిషనర్ ఇవి.రమణ బాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. నెహ్రూ నగర్ వెంకటేశ్వర్లు స్వామి దేవాలయం ఛైర్మన్ నకిరికంటి విశ్వేశ్వర రావు, సత్యసాయి సేవా సమితి నందిగామ కన్వీనర్ వాసుదేవరావు, సేవాదళ్ ఇన్చార్జి రవీంద్ర రాజు, సభ్యులు కొత్త సంగమేశ్వర రావు, సూర్యనారాయణ గురవయ్య, మహిళా సేవాదళ్ ఇన్చార్జి సుశీల పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : ప్రపంచ టెలివిజన్ డే వేడుకలు నందిగామ టీవి టెక్నీషియన్ ఉమ్మడి కష్ణాజిల్లా యూనియన్ ప్రెసిడెంట్ ఎమ్.ఏ. పాషా ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. టీవి టెక్నీషియన్లు నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా జిల్లా ప్రెసిడెంట్ పాషా ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్యకు ప్రభుత్వ విప్ పదవి వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. టి.వి.టెక్నీషియన్ సభ్యులు రాష్ట్ర ఆర్యవైశ్య డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ టిడిపి పట్టణ అధ్యక్షులు ఏచూరి రాము పాల్గొన్నారు.

పాలసీలపై జిఎస్‌టిని రద్దు చేయండి

ఎల్‌ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా



ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కేంద్ర ప్రభుత్వం ఐఆర్‌డిఎని అడ్డుపెట్టుకొని ఎల్‌ఐసిలో తీసుకువస్తున్న వినాసరకార విధానాలను నిరసిస్తూ ఎల్‌ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం ఎల్‌ఐసి మచిలీపట్నం డివిజనల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒఐ సౌత్ సెంట్రల్ జోన్ ప్రధాన కార్యదర్శి పి ఎల్.నరసింహారావు మాట్లాడుతూ ఏజెంట్ల నుండి కమీషన్ రికవరీ చేసే "క్లాబ్యాక్ ఆఫ్ కమిషన్" నిబంధన తొలగించాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు క్లబ్ ఏజెంట్లకు మాత్రమే మెడిక్లెయిమ్ సౌకర్యం ఉండగా ఇక నుండి క్లబ్ తో సంబంధం లేకుండా ఏజెంట్లు అందరికీ వారి కుటుంబ సభ్యులకు 2 లక్షల మెడిక్లెయిమ్ ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించిందన్నారు.మొదటి సంవత్సరం కమీషన్ లో మార్పులు కారణంగా క్లబ్ ఏజెంట్లు, ఎం డి ఆర్ టి ఏజెంట్లు నష్టపోతారని తెలుపగా మైక్రో ఇన్సూరెన్స్ పాలసీల ద్వారా ఆ నష్టాన్ని భర్తీ చేసేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు.కానీ అమలుకు నోచుకోలేదన్నారు. కనీస ఇన్సూరెన్స్ 2 లక్షల నుండి గతంలో లాగా 1 లక్షకు తగ్గించాలని డిమాండ్ చేశారు. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జి.రవి కిషోర్ మాట్లాడుతూ భారతదేశంలో కనీస జీవితకాలం పెరుగుతున్నందున ఇన్సూరెన్స్ తీసుకునే వయస్సును పెంచాల్సింది పోయి ప్రవేశ వయస్సుని 55 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలకు తగ్గించాలన్న నిర్ణయాన్ని పునరాలోచించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి నిర్ణయాలు చేయడం వల్ల ఎల్‌ఐసి నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఐసిఇయు డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.కిషోర్ కుమార్, ఎల్‌ఐసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఎస్ ధనుంజయరావు, సిఐటియు నాయకులు టి.చంద్రపాల్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కోశాధికారి పి.శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.గాంధీ రామ్మోహన్‌రావు, కె.ఉదయలక్ష్మి, డివిజన్ ఉపాధ్యక్షులు కె.రాజారావు, షేక్ నబి బాజీ పాల్గొన్నారు.



కలెక్టర్‌ను కలిసిన ముడా చైర్మన్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) చైర్మన్‌గా నియమితులైన మట్టా ప్రసాద్ గురువారం జిల్లా కలెక్టర్ డికె బాలాజీని ఆయన ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసాద్‌కు అభినందనలు తెలిపారు.

హామీలను అమలు చేయాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ: కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని జై భీమ్ భారత్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ సముద్రాల అంబేద్కర్ డిమాండ్ చేశారు ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాలంటీర్లను తిరిగి విధుల్లోకి తీసుకొని రూ పదివేల జీతం ఇస్తామని ఇచ్చిన హామీ నేటికీ నెరవేరకపోవడం దురదృష్టమన్నారు. బుధవారం అసెంబ్లీలో మంత్రి డోల వీరాంజనేయులు మాట్లాడుతూ వాలంటీర్లను గత ప్రభుత్వమే నిలిపివేసిందని ఆ వ్యవస్థ మనుగడలోనే లేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వాలంటీర్లను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని తమ పార్టీ వాలంటీర్లకు మద్దతుగా నిలుస్తుందని అంబేద్కర్ తెలిపారు.

గోకులాల నిర్మాణానికి శంకస్థాపన

ప్రజాశక్తి-ఘంటసాల: సూరపనేనివారి పాలెంకు చెందిన పాడి రైతు సూరపనేని రమేష్ కు మినీ గోకులం పథకం ద్వారా మంజూరైన పశువుల షెడ్ల నిర్మాణానికి గురువారం కూటమి నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తెలుగు యువతఆర్గానైసింగ్గా సెక్రటరీ తాడికొండ చిన్నా మాట్లాడుతూ పశు వుల సంరక్షణకు ప్రభుత్వం మినీ గోకులం పథకం ద్వారా రాయితీపై పాడి రైతులకు షెడ్లు నిర్మిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్, గ్రామ టీడీపీ అధ్యక్షులు దాసం రామకష్ణ, గ్రామ జనసేన అధ్యక్షులు కొండవీటి పవన్ కుమార్, టీడీపీ నాయకులు కటారి తాతయ్య, సూరపనేని కిషోర్, పి.రామకృష్ణప్రసాద్ పాల్గొన్నారు.



ఎడ్లలంకకు కాజ్వే నిర్మాణం



ప్రజాశక్తి-అవనిగడ్డ: ఇటీవల కృష్ణా నది వరదల కారణంగా అవనిగడ్డ మండలం పాత ఎడ్ల లంక గ్రామానికి నిర్మించిన కాజ్వే కొట్టుకుపోయి గ్రామస్తు లు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ఆ గ్రామానికి చెందిన ఎన్నారై బో బ్బా ముందుకు వచ్చారు. వరదల వల్ల కాజ్వే కొట్టుకుపోవడంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు పనులకు వెళ్లే మహిళలు లైవ్లో దిగి వెళ్ళవలసి వస్తుందని పోటు సమయంలో నది దాటేందుకు తీవ్ర అవస్థలు పడవలసి వస్తుందని గ్రామస్తులు అవనిగడ్డలోని టిడిపి నియోజకవర్గ పార్టీ కార్యాలయానికి వచ్చి గోవర్ధన్‌కు తెలపడంతో తన స్వగ్రామమైన ఎడ్ల లంక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుసుకున్న గోవర్ధన్ కొట్టుకుపోయిన కాజ్వే నో పునరుద్ధరణ చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. వెంటనే స్థానిక నేతలతో కలిసి కాజ్వే కొట్టుకుపోయిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కొల్లూరి వెంకటేశ్వరరావు, తెలుగు యువత నాయకుడు మేడికొండ విజయ్, గ్రామ పెద్దలు పీత వెంకటేశ్వరరావు, ఒడుగు రవి, కొల్లూరి వాసు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు



ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల మండల వెలుగు కార్యాలయంలో తహసీల్దార్ బి.విజయప్రసాద్ అధ్యక్షతన రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లపై గ్రామస్థాయి కమిటీ సభ్యులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు (పిఏసిఎస్ సిఈవోలు, డిసిఎంఎస్)కు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా ధాన్యం సేకరణ చేయటానికి గ్రామస్థాయి, మండల స్థాయి కమిటీలను వేయటం జరిగిందని తెలిపారు. గ్రామస్థాయి కమిటీలో వీఆర్వోలు, వీఏఏలు, రైతు సేవా కేంద్రం దగ్గరలోని మిల్లర్, ఒక రైతు (వ్యవసాయం పట్ల అవగాహన ఉన్న) కమిటీ గానూ, మండల సాయి కమిటీలో తహసీల్దార్, మండల వ్యవసాయ అధికారి, రైతు, మిల్లర్ సభ్యులుగా ఉంటారని తెలిపారు. ధాన్యం సేకరణ ఏమైనా సమస్యలు ఉన్నా కమిటీ సభ్యుల దృష్టికి తీసుకురావచ్చునని తెలిపారు. ప్రభుత్వమే నేరుగా రైతుల ఖాతాల్లో ధాన్యం తాలుకా నగదుతోపాటు గోనె సంచులు, హమాలీ, రవాణా ఖర్చులను (రైతులు ఏర్పాటు చేసుకుంటే) జను చేయటం జరుగుతుందని తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారి కె.మురళీకష్ణ మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా షెడ్యూలింగ్ చేయించుకుని జిపిఎస్ ఉన్న వాహనం ద్వారా ట్రక్ షీట్ తో ధాన్యంను మిల్లుకు తరలించుకోవాలని తెలిపారు. 48 గంటల్లో నగదు జమ అవ్వుతుందని తెలిపారు. రైతులు విధిగా పౌరసరఫరాల శాఖ వారి సూచనలు పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ రైతుల ప్రతినిధి వేమూరి సాయి వెంకట రమణ, పలు పీఏసీఎస్ సెక్రటరీలు, రైతు ప్రతినిధులు, మిల్లర్లు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేస్తాం : నీలిమ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): క్రీడలతోనే శారీరక, మానసిక ఆరోగ్యం సాకారమవుతుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సతీమణి కొల్లు నీలిమ పేర్కొన్నారు. మచిలీపట్నంలో కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నీని నోబుల్ కళాశాల మైదానంలో గురువారం ఆమె ప్రారంభించారు. కాసేపు క్రికెట్ ఆడి అలరించారు. అనంతరం క్రీడాకారులతో మాట్లాడుతూ.గతంలో యువత క్రీడలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చేవారని, ఇప్పుడు క్రీడల్ని నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో మచిలీపట్నం నియోజకవర్గం నుండి కూడా కొంత మంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్నేహ పూర్వక వాతావరణం, టీమ్ లీడ్ చేసే సామర్థ్యాలు క్రీడలతోనే మెరుగుపడతాయని అన్నారు. మొత్తంగా ఈ టోర్నీకి 60 టీములు నమోదు చేసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తొలి మ్యాచ్



కెఆర్‌యు ఫైనల్ ఇయర్‌కు సిండికేట్ 11 మధ్య జరగగా సిండికేట్ 11 టీం 13 పరుగులతో గెలుపొందింది. రెండో మ్యాచ్ ఐకాన్ ప్లేయర్స్‌కు రాయల్ స్ట్రైకర్స్‌కు మధ్య జరగగా ఐకాన్ ప్లేయర్స్ 40 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మేరకు ఇరు టీములకు కొల్లు నీలిమ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పరిరక్షణ తెలుగు యువత అధ్యక్షుడు సలీం, రాణా, హితీష్ పాలపర్తి తదితరులు పాల్గొన్నారు.



విశ్వభారతి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుడివాడ: స్థానిక షా గులాబ్ చంద్ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో ఆఖరి రోజు నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విశ్వభారతి విద్యార్థులు వివిధ కేటగిరీల్లో 27 మంది విద్యార్థులు బహుమతులు సాధించారు. గురువారం ఈ మేరకు విజేతలను అభినందించే కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించారు. అనంతరం బహుమతులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల ఛైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ అభినందించారు.

సిఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

ప్రజాశక్తి-కంకిపాడు: పోరంకిలోని టిడిపి కార్యాలయంలో సిఎం సహాయ నిధి కింద మంజూరైన 24,67,621 రూపాయలను ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నంలోని నోబుల్ హైస్కూల్ (2004) పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ప్రధాన ఉపాధ్యాయులు మరియు హాస్టల్ వార్డెన్ లు పాల్గొన్నారు. నోబుల్ కాలేజీ ఆడిటోరియంలో ఘనంగా ఆత్మీయ కలయిక నిర్వహించడం జరిగింది. పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఉపాధ్యాయులను సత్కరించడం జరిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపాధ్యాయులతో కలిసి స్కూల్ రోజుల్లో జ్ఞాపకాలు స్మరించుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల చనిపోయిన వారి గురించి శ్రద్ధాంజలి ఘటించి వాళ్లకు నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులైన తోకల కిరణ్. వాక సర్వేశ్వరరావు, వాసు, శివనాగరాజు చేబ్రోలు జాషువా తదితరులు విజయవంతంగా నిర్వహించారు.

డిఎస్‌సి నోటిఫికేషన్ కోరుతూ ధర్నా

ప్రజాశక్తి-అవనిగడ్డ: కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తక్షణమే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వైసిపి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో అవనిగడ్డలో ధర్నా నిర్వహించారు. గురువారం పలువురు డీఎస్సీ అభ్యర్థులు ప్రదర్శన నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ రవిచంద్ర మాట్లాడుతూ లక్షలాదిమంది నిరుద్యోగులు డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారన్నారు. నవంబర్ మూడున నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు మొదటి ప్రభుత్వం ప్రకటించి తర్వాత దాన్ని ఆరో తేదీకి ఇస్తున్నట్లు ప్రకటించిందన్నారు. దాన్ని కూడా వాయిదా వేసి నిరుద్యోగుల్ని చంద్రబాబు సర్కార్ వంచన చేసిందని విమర్శించారు. ఇంకా నేటికీ నోటిఫికేషన్ విడుదల చేయలేదన్నారు. తక్షణమే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు ఐ.శ్రీనివాస్, కె.శివారెడ్డి పాల్గొన్నారు.

సర్వజన ఆసుపత్రిలో భద్రత కల్పించాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి, వైద్యులకు భద్రతా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి ఇంచార్జ్ సూపర్డెంట్ డాక్టర్ జి భానుమూర్తి ఆధ్వర్యంలో పలువురు వైద్యులు గురువారం జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరావును కలిసి విజ్ఞప్తి చేశారు. కలకత్తాలో జరిగిన ఘటన వల్ల రాత్రి పూట విధులు నిర్వహించే వైద్యులకు భరోసా కల్పించే విధంగా భద్రత చర్యలు తీసుకోవాలని కోరారు.ఆసుపత్రిలో రాత్రి పోలీస్ గస్తీ పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాలపై జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందించారని ఆసుపత్రి, వైద్యుల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎస్పీని కలిసిన వారిలో వైద్యశాల పర్యవేక్షణ అధికారులు డాక్టర్ శ్రీనివాసులు ఆర్ ఎం ఓ డాక్టర్ నిరంజన్ లు ఉన్నారు.





డివైడర్ వద్ద పనులు పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్లు అప్పాజీ, రాజేష్

నెహ్రూ బొమ్మ సెంటర్లో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద ట్రాఫిక్ ఇక్కట్లు తొలగనున్నాయి. గణపతిరావు రోడ్డు నుండి తమ్మిన పోతరాజు రోడ్డుకు వెళ్లే వాహనాలకు నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద టర్నింగ్ తీసుకోవడం ఇబ్బందిగా మారడంతో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ ఇక్కట్లతో వాహనదారులు సతమతమవుతున్నారు. ఈ విషయంలో ప్రజల ఇబ్బందులను పశ్చిమ నియోజకవర్గ ఎంఎల్‌ఎ సుజనా చౌదరి దృష్టికి ఆ ప్రాంత కార్పొరేటర్లు మరుపిళ్ళ రాజేష్, మహాదేవు అప్పాజీరావు, కూటమి నాయకులు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో సుజనా సూచనల మేరకు నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద డివైడర్‌ను కొంత భాగం తొలగించి శిలాఫలకాన్ని పక్కకి జరిపించి ట్రాఫిక్ సమస్య లేకుండా కార్పొరేషన్ అధికారులు పనులు ప్రారంభించారు. వీలైనంత త్వరగా నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద ట్రాఫిక్ సమస్య లేకుండా స్థానికులకు ప్రజలకు, వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన పనులు పూర్తిచేసి రెండు పక్కల ప్రమాదాలు జరగకుండా స్పీడ్ బ్రేకర్లు యేర్పాటు చేయనున్నట్లు కార్పొరేటర్లు మహాదేవు అప్పాజీరావు, మరుపిళ్ల రాజేష్ తెలిపారు.



సర్టిఫికెట్లు అందుకున్న మహిళలతో సునీత జైన్, కష్ణవేణి, శైలజ

మహిళా సాధికారతే లక్ష్యంగా ఇన్నర్ వీల్ బోటిక్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఆర్థిక స్వావలంబన పొందడం ద్వారా మహిళా సాధికారత సాధించడమే లక్ష్యంగా ఇన్నర్ వీల్ బోటిక్‌ని ప్రారంభించినట్లు ఇన్నర్ వీల్ ఇండియా అధ్యక్షురాలు సునీత జైన్ చెప్పారు. ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ సన్ షైన్ సహకారంతో కొత్తపేట, కె.బి.ఎన్ కాలేజీ యు.జి.సి ఉమెన్ స్టడీస్ సెంటర్ విభాగంలో ఏర్పాటుచేసిన బోటిక్‌ను గురువారం ఆమె ప్రారంభించారు. అనంతరం, ఆమె మాట్లాడుతూ కుట్టుపనుల వంటి చేతివృత్తుల ద్వారా మహిళలు ఇంటి నుంచి పనిచేస్తూనే చక్కటి ఆదాయం పొందే అవకాశం ఉంటుందన్నారు. తమలోని నైపుణ్యాలను మరింత పెంచుకోవడం, కాలానికి అనుగుణంగా ప్రజల్లో మారుతున్న ఇష్టాలను తెలుసుకుంటూ వస్త్రాలు డిజైన్ చెయ్యగలిగితే మంచి సంపాదన పొందడం సాధ్యమవుతుందన్నారు. కె.బి.ఎన్. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ క్లబ్ సహకారంతో తమ కాలేజీలో నిత్యం ఉచిత కుట్టు శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు కళాశాల సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాస్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, ఉమెన్ స్టడీస్ సెంటర్ కన్వీనర్ వి.శైలజ, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ సన్‌షైన్ అధ్యక్షురాలు కరంబీర్ కౌర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - భవానీపురం : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన షేక్ ఖాదర్ మస్తాన్ (52) కుటుంబానికి పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) సూచనతో ఆర్థికసాయం అందించారు. పూర్ణానందంపేటకు చెందిన ఖాదర్ మస్తాన్ నూతక్కి వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. మృతునికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తె షేక్ అర్షియా బిజెపి జిల్లా మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీగా ఉన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ సుజనా దృష్టికి విషయాన్ని తీసుకెళ్లగా రూ.10 వేలు సాయం కార్యాలయ సిబ్బంది అందజేశారు.

ఆటో కార్మికులపై ఫైనాన్షర్ల వేధింపులు ఆపాలి

సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్

ప్రజాశక్తి - విజయవాడ : ఆటో కార్మికులపై ఫైనాన్స్ కంపెనీల వేధింపుల నిలుపదల చేయాలని సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ పేర్కొన్నారు. గురువారం శ్రీశ్రీ భవన్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆటో కార్మికులపై ఫైనాన్షర్ల వత్తిడి పెరిగిపోయిందని, దీని వల్ల ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫైనాన్సర్ల వేధింపులు ఆపాలని, సంబంధిత అధికారులు కూడా పరిశీలించాలని కోరారు. వరదల్లో నష్టపోయిన ఆటో కార్మికులకు రాష్ట్రప్రభుత్వం పూర్తిస్థాయి నష్టపరిహారం అందచేయాలని డిమాండ్ చేశారు. ఆటో వత్తిలో ఉన్న వారంతా పేదవారే ఉన్నారనీ, డిగ్రీ, బి.టెక్, ఆపై పెద్ద చదువులు చదువుకున్నా, ఉద్యోగాలు లేక ఆటోవృత్తినే నమ్ముకుని జీవిస్తున్నారని తెలిపారు. కొంతమంది ఆటో కొనే స్తోమతలేక ఫైనాన్స్‌లలో తీసుకున్నారని తెలిపారు. ఇటీవల కాలంలో వచ్చిన వరదల్లో సర్వం కోల్పోయిన కార్మికులు ఆటోల కిస్తీలు కట్టలేక అనేక ఇబ్బందుల్లో వున్న నేపథ్యంలో ఫైనాన్స్ కంపెనీలు తమ కిస్తీలు కట్టాలని తీవ్ర ఒత్తిడి చేస్తున్నందున నగరంలో ఇద్దరు వ్యక్తులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. ఇది ఫైనాన్స్ కంపెనీల దుర్మార్గానికి పరాకాష్టగా మారింది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం కల్పించుకుని 3నెలల పాటు మారటోరియం ప్రకటించాలని కోరారు. కేంద్రం మరోకొత్త యాప్‌ను ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతుందనీ, ఇది రాబోయే కాలంలో ఆటో కార్మికుల పాలిట శాపంగా మా రనుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు ఫలితంగా వేలాది రూపాయలు జరిమానాలు విధించటంతో కుటుంబ పోషణ చేసుకోలేక, పిల్లలను చదివంచుకోలేక కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సి.ఐ.టి.యు) ప్రధాన కార్యదర్శి కె.దుర్గారావు, ఆటో వర్కర్స్ యూనియన్ నగర నాయకులు బి.రూబేన్ కుమార్, ఎం.హనుమంతరావు, రాఘవ, డి.కాళేశ్వరరావు, రామకృష్ణ, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాశీనాథ్

నేటి నుంచి హస్తకళా ప్రదర్శన ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : హస్తకళాభిమానులను అలరించేలా ఈ నెల 22వ తేదీ నుంచి విజయవాడ, మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో లేపాక్షి గాంధీ శిల్ప్ బజార్‌ను ఏర్పాటుచేస్తున్నామని ఏపీ హస్తకళల అభివద్ధి కార్పొరేషన్ (ఏపీ హెచ్‌డీసీ) లిమిటెడ్ వీసీ, ఎండీ ఎం.విశ్వ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రదర్శనను మంత్రులు ఎస్.సవిత, సత్యకుమార్ యాదవ్, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. డిసెంబర్ 1వ తేదీ వరకు నిర్వహించనున్న గాంధీ శిల్ప్ బజార్ ఎగ్జిబిషన్‌లో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన హస్తకళాకారులు కళానైపుణ్యంతో తయారుచేసిన ఉత్పత్తులను దాదాపు 100 స్టాళ్ల ద్వారా ప్రదర్శన, అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టెక్స్‌టైల్స్, ఎంబ్రాయిడరీ, గ్రాస్ లీఫ్, ఇమిటేషన్ జువెలరీ, కార్పెట్స్, లెదర్ ఆర్టికల్స్, హ్యాండ్ బ్లాక్ ప్రింటింగ్, టై అండ్ డై చీరలు, ఉడ్ కార్వింగ్, లేస్ బ్యాగులు, డ్రెస్ మెటీరియల్స్, కొండపల్లి బొమ్మలు, బాటిక్ ప్రింట్స్ వంటి ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయన్నారు. కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ ప్రాయోజికత్వంతో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఆధ్వర్యంలో లేపాక్షి గాంధీ శిల్ప్ బజార్‌ను నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు ఎస్.సవిత, సత్యకుమార్ యాదవ్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎంఎల్‌ఎ బోండా ఉమామహేశ్వరరావు తదితర ప్రజాప్రతినిధులతో పాటు టెక్స్‌టైల్స్, చేనేతతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరవుతారని విశ్వ వెల్లడించారు.



డ్రోన్ పై సర్వే పరిశీలన

ప్రజాశక్తి - కంచికచర్ల : పరిటాల గ్రామ పంచాయతీలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు గ్రామ పంచాయతీ ప్రణాళికబద్ధమైన అభివద్ధి ప్రణాళిక (జిపిఎస్ డిపి)లో భాగంగా డ్రోన్ పై సర్వే జరిగింది. గురువారం పరిటాలలో ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని జిపిఎస్ డిపి స్టేట్ కోఆర్డినేటర్ ఎన్.శ్రీనాథ్ ప్రారంభించారు. సెంట్రల్ మినిస్టర్ ఆఫ్ పంచాయితీరాజ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో డ్రోన్ పై సర్వేకు పరిటాల గ్రామాన్ని ఎంపిక చేశారు. ఈ సర్వే ద్వారా పరిటాల గ్రామానికి కావలసిన మౌలిక సదుపాయాలు గుర్తిస్తారు. గ్రామ పంచాయతీని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు కావలసిన అవసరాలను గుర్తించి, ప్రాజెక్టు రిపోర్ట్ తయారుచేసి ప్రభుత్వానికి నివేదిస్తారు. ఇందుకోసం అవసరమైన డ్రోన్ సర్వే కార్యక్రమాలు పరిటాలలో ప్రారంభించారు. కార్యక్రమంలో జిపిఎస్ డిపి కోఆర్డినేటర్ వినోద్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారిణి పి.లావణ్య కుమారి, ఎంపిడిఒ బిఎం లక్ష్మి కుమారి, ఇఒఆర్‌డి.శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఉప సర్పంచ్ తారాబి, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.



డ్రోన్ సర్వేను ప్రారంభించిన శ్రీనాథ్

బిర్లా ఓపస్ పెయింట్స్ 4వ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :

గ్రాసిమ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌లో విభాగమైన బిర్లా ఓపస్ పెయింట్స్ నాల్గో ప్లాంట్‌ను ప్రారంభించినట్లు ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార్ మంగళం బిర్లా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తిగా ఆటోమేటెడ్, ఇంటిగ్రేటెడ్ పెయింట్ ప్లాంట్ తన వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించిందన్నారు. ఇది కంపెనీ తయారీ సామర్థ్యాన్ని ఏడాదికి 866 మిలియన్ లీటర్లకు వృద్ధి చేయగా, బిర్లా ఓపస్ పెయింట్స్ సంస్థాపిత సామర్థ్యంతో 2వ అతిపెద్ద డెకరేటివ్ పెయింట్స్ తయారీ దారుగా అవతరించిందని పేర్కొన్నారు. పూర్తి స్థాయి కార్యకలాపాలు ప్రారంభించిన మొదటి మూడేళ్ళలో రూ.10వేల కోట్ల ఆదాయ లక్ష్యాన్ని చేరుకోవడానికి సరైన మార్గంలో వెళ్తున్నామని పేర్కొన్నారు.

కోల్గేట్ ఓరల్ హెల్త్ డెంటల్ స్క్రీనింగ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఓరల్ హెల్త్ ప్రయాణంలో విజేతగా నిలిచే లక్ష్యంలో భాగంగా, ప్రముఖ ఓరల్ కేర్ బ్రాండ్ కోల్‌గేట్–పామోలివ్ (ఇండియా) లిమిటెడ్, సరికొత్త రూపంలో ఓరల్ హెల్త్ మూవ్‌మెంట్‌ను ప్రారంభించామని తెలిపారు. ఓరల్ హెల్త్ కేర్‌కు సంబంధించిన అవగాహనను, సేవల అందుబాటు మధ్య అంతరాన్ని తగ్గించడానికి సాంకేతికతను వినియోగించు కుంటూ, ఓరల్ హెల్త్‌కు ప్రాధాన్యతనిచ్చేలా ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అన్నారు. ఓరల్ ఈ హెల్త్‌తో పాటు దంతాల పరిరక్షణపై కూడా వివిధ కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు.

పిల్లలకు కాల్షియం కోసం పాలివ్వాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పిల్లలో కాల్షియం కోసం పాలు తప్పనిసరిగా ప్రతి రోజు ఇవ్వాలని గోద్రెజ్ సంస్థ ఇన్చార్జి కె.రాజీవ్ తెలిపారు: నగరంలోని గోద్రెజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలివ్వడంలో హేతుబద్ధతను అర్థం చేసుకోవడానికి భారతీయ తల్లిదండ్రుల నడుమ గోద్రెజ్ జెర్సీ ఒక సర్వే నిర్వహించిందని తెలిపారు. ఎక్కువ మంది చిన్న పిల్లలో కాల్షియం పెంపొందించుకోవడానికి కొంత శక్తిని అందించటంతో పాటు ఫిట్‌నెస్, బరువు నిర్వహణ అవసరాలను పాలు తీరుస్తాయని, అన్నారు. 60 శాతం తల్లిదండ్రులు తమ పిల్లలకు కాల్షియం అందించటం కోసం పాలిస్తున్నామని చెప్పారన్నారు. పాలు ప్రతి రోజు తీసుకోవడం వలన మంచి శక్తి అందుతుందని అన్నారు.

15న ఐక్య క్రైస్తవ సెమీ క్రిస్మస్

ప్రజాశక్తి- నందిగామ : ఐక్య సెమీ క్రిస్మస్ వేడుకలు నందిగామ నియోజకవర్గ ఐక్య క్రైస్తవ సెమీ క్రిస్మస్ వేడుకలు డిసెంబర్ 15న ఆదివారం సాయంత్రం 5 గంటల నుండి అయ్యదేవర కాలేశ్వరరావు సభా ప్రాంగణంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

రోడ్డు పనుల పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :

నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఎన్‌ఆర్‌జిఎస్ రోడ్డును డ్వామా పీడీ రాము గురువారం పరిశీలించారు. మండ లంలోని బలుసుపాడు గ్రామ పంచాయతీ పరిధిలో గురుధాం ఆశ్రమం ఎదురుగా జిల్లా పరిషత్ హైస్కూల్‌కి వెళ్ళే రోడ్డును స్థానిక ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చొరవతో ఎన్‌ఆర్‌జిఎస్ నిధులతో నూతనంగా ఏర్పాటు చేస్తున్నారు. సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు రూ.20 లక్షలు ఎన్.ఆర్.జి.ఎస్ నిధులతో నూతనంగా విద్యార్థుల రాకపోకల కోసం రోడ్డును ఏర్పాటు చేస్తున్నట్లు రాము తెలిపారు. పీడీ వెంట చిల్లకల్లు పంచాయతీ ఎఇ కె.శ్రీనివాసరావు, ఎన్.ఆర్.జి.యస్ విసి ఇ.సంతోష్, ఎపిఒ కెవి.రామకృష్ణ, కాంట్రాక్టర్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.